TIMES OF VARTHA (09-05-24)f_times of varha main (13-2).qxd 5/9/2024 6:15 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 09- మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 299 | పేజీలు 09 | వెల : 6/-


## కాంగ్రెస్ పార్టీ
# అబద్ధాల కోరు పార్టీ



- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- మాకు తొలి ప్రాధాన్యత దేశం.. కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు కుటుంబం: మోడీ

టైమ్స్ఆఫ్ వార్త–ఉమ్మడి వరంగల్ జిల్లా:

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ఆగింది. మూడో దశ పోలింగ్ తర్వాత బీజేపీ గెలుపు ఖాయమైంది. మూడు దశల్లో కలిపి కాంగ్రెస్ గెలిచే సీట్లు కనిపించడం లేదు. అందుకే ఆ పార్టీ ఇప్పుడు గెలిచే సీట్లను భూతద్దం పెట్టి చూసుకుంటుదని భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. బుధవారం వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు ఆకాంక్షిస్తూ, గ్రేటర్ వరంగల్ పరిధిలోని లక్ష్మీపూర్ లో ఏర్పాటు చేసిన ఓరుగల్లు జన సభకు ముఖ్యఅతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ అబద్ధాల కోరు పార్టీ. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ఆగిదన్నారు. వరంగల్ చాలా ముఖ్యమైనది. 40ఏండ్ల క్రితమే బీజేపీ వరంగల్ సీటు గెలిచింది. ఎప్పుడు కష్టం వచ్చినా బీజేపీకి అండగా ఉంటున్నది. దేశాన్ని ఇప్పుడు తప్పుడు వాళ్ళ చేతిలో పెట్టవద్దు. వికసిత్ భారత్, వికసిత్ తెలంగాణ... ప్రపంచంలో భారత్ ఇప్పుడు నెంబర్ వన్, పిల్లల ఉజ్వల్ భవిష్యత్ కోసం అప్ కి బార్ బీజేపీ సర్కారు రావాలన్నారు. 10 ఏండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు... పెద్ద నగరాల్లో బాంబు పేలుళ్లు, పెద్ద కుంభకోణాలు ఉండేవి. ఇప్పుడు ఇండియా కూటమి వస్తే ఐదు సంవత్సరాలలో ఏడాదికి ఒక పీఎం ఉంటారన్నారు. ఇండియా కూటమి కాదు అది. దేశాన్ని బలాత్కార్ కూటమి. ఆ కూటమిలోని ఒక్కో పార్టీకి ఒక్కో ప్రధానమంత్రి ఉన్నారు. కాంగ్రెస్ అబద్ధాల కోరు పార్టీ, సోనియా పుట్టినరోజున రుణమాఫీ చేస్తామని రుణమాఫీ హామీ నెరవేర్చలేదు. లోక్ సభ ఎన్నికల కోసం మళ్ళీ మోసం చేస్తున్నారు. ఇప్పుడు ఆగస్టు 15 అంటున్నారు. ఇప్పుడు రాజన్న పేరు మీద ఒట్టు పెట్టారు. సనాతన ధర్మంను తిట్టేవాళ్ళు, దేవునిపై ఒట్టు వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ అమరవీరులకు పెన్షన్, 250 గజాల జాగా, మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పింది. ఒక్క హామీని నెరవేర్చలేదు. పైగా కరెంటు కోతలు పెరిగాయి. తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ అమలవుతుందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బ్లాక్ మనీ, అవినీతి మనీ బయటికి తెస్తుంటే, అవినీతిపరులు మోదీని తిడుతున్నారని తెలిపారు. అంబెద్కర్ మత రిజర్వేషన్లు ఇవ్వొద్దని చెప్పారు. కాంగ్రెస్ కర్ణాటకలో బీసీ రిజర్వేషన్లు ముస్లింలకు ఇచ్చారు. దేశం మొత్తం అలాగే చేస్తారు. ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణను కాంగ్రెస్ మోసం చేసింది. నేను ఇచ్చిన మాట పూర్తి చేస్తాను. రామ్ నాథ్ కొవింద్, ద్రౌపది ముర్ములను రాష్ట్రపతులను చేసిన సంస్కృతి బీజేపీ పార్టీదన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి ఎన్నికల్లో వారిని ఓడగొట్టాలని చూసింది. బీఆర్ఎస్ పార్టీ దళిత సీఎం హామీ, దళితబంధు ఇయ్యలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేసింది.కాంగ్రెస్ పాలన వైఫల్యాలను తెలంగాణ రైతులు భరించాల్సి వస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నది. బిజెపి రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నది. తెలంగాణలోని 40 లక్షల మంది రైతులకు పిఎంకెఎస్వై ఇస్తున్నాము. లోక్ సభ ఎన్నికల్లో మీ ఓటు తెలంగాణకు నష్టం చేసే వారికి వెయ్యొద్దు. దేశాన్ని ముందుకు తీసుకువెళ్తున్న బీజేపీకి ఓటు

మిగతా 9లో..

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే
# రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు రక్షణ



- రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేసే బిజెపి ప్రభుత్వాన్ని రద్దు చేసేందుకు సర్వం సిద్ధం
- బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ల రద్దు నెత్తిమీద కత్తిలా వేలాడుతుంది
- అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తానంటే 14 కోట్ల జనాభా ఉన్న ప్రజలు చూస్తూ ఊరుకోరు
- ఎంపీగా అరవింద్ నిజామాబాదును కనీసం స్మార్ట్ సిటీగా మార్చలేకపోయాడు
- సంపూర్ణంగా నిర్లక్ష్యం చేసి ఈ ప్రాంత అభివృద్ధికి అడ్డుకున్నాడు
- జీవన్ రెడ్డిని గెలిపిస్తే ఉమెన్స్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్ తెచ్చే బాధ్యత నాదే
- నిజామాబాద్ రోడ్ షో కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టైమ్స్ అఫ్ వార్త–నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రిజర్వేషన్లను రద్దు చేసే యోచన లో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలంతా కలిసి రద్దు చేసేందుకు సిద్ధమయ్యారని, ఈ రిజర్వేషన్ల రద్దు ఈ పేద ప్రజల నెత్తిమీద కత్తిలా వేలాడుతున్న ప్రమాదం నెలకొందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్ షో కార్నర్ మీటింగ్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వీరంతా కలిసి నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా జీవన్ రెడ్డిని ఈ బరిలో దించగా ఆయనను గెలిపించేందుకు వేలాది సంఖ్యలో తరలివచ్చిన జనాలకు మనస్ఫూర్తి గా ధన్యవాదాలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను, నిజామాబాద్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా వంచించి నమ్మించి మోసం చేసిన టిఆర్ఎస్ పార్టీని బండకేసి కొట్టి బొంద పెట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించార న్నారు. అదేవిధంగా అర్బన్ లోను మూడు రంగుల జెండా ఎగురుతుంది, షబ్బీర్ అలీనీ భారీ మెజారిటీతో గెలిపించుకొని మంత్రిగా ఈ పేద ప్రజల కోసం సేవలందిస్తారని ఆశిం చామని అర్బన్‌లో ఆ అవకాశం రాలేద న్నారు. అదేవిధంగా 2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో వంద రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీ తెస్తానని చెప్పిన చంద్రశేఖర రావు కూతురు కల్వకుంట్ల కవితను ఎంపీగా గెలిపించగా ఇచ్చిన మాట నెరవేర్చకపోవడం తో 2019 ఎన్నికల్లో ఈ ప్రాంత చెరుకు రైతులు పసుపు రైతులు అంతా ఏకమై వారిని నట్టేట ముంచినందుకు సుమారు 70 మంది రైతులు ఎన్నికల బరిలో దిగి కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టి బాండ్ పేపర్ ఇచ్చిన గుండును గెలిపిం చుకున్నారన్నారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానన్న ఎంపీ అరవింద్ ఐదు సంవత్సరాలైనా తేకుండా పసుపు రైతులను మోసం చేశారన్నారు. అంతేకాకుండా రైతులను ఈ ప్రాంత పెద్దలను అవమానించే విధంగా మాట్లాడారన్నారు. మళ్లీ ఈసారి ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారన్నారు. అయితే గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ప్రధానమంత్రిగా మోడీ నిజామాబాద్ పార్ల మెంట్ సభ్యునిగా ఉన్న అరవింద్ నిజామా బాదును స్మార్ట్ సిటీగా మార్చలేకపోయార న్నారు. ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు కూడా తేలేదన్నారు. చెరుకు రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించలేదన్నారు. తెలంగా ణ యూనివర్సిటీ కి ఇంజనీరింగ్ కాలేజ్, ఉ మెన్స్ డిగ్రీ కాలేజ్ తేలేకపోయారన్నారు. ఈ ప్రాంతాన్ని సంపూర్ణంగా నిర్లక్ష్యం చేసి ఈ ప్రాంత అభివృద్ధికి అడ్డుపడి ఈరోజు మళ్లీ ఎన్నికలలో పోటీ చేస్తూ రాజ్యాంగాన్ని మారుస్తానని అనడం ఎంతవరకు సమం జసం అన్నారు. అధికారంలోకి రాగానే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్న అరవి ంద్‌ను సూటిగా ప్రశ్నిస్తూ రాజ్యాంగాన్ని మార్చే అధికారం మీకు ఎవరిచ్చారు అని నిలదీశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తానంటే దేశంలోని 14 కోట్ల జనాభా ఉన్న ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. అందుకే రాజ్యాంగాన్ని మారుస్తానన్న వాళ్ళను గద్దె దించాల్సిందేనని నిజామాబాద్ జిల్లా ప్రజల్లో ఉందన్నారు. 1881 నుంచి బ్రిటిష్ కాలం నుంచి ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి 140 సంవత్సరాలు

మిగతా 9లో..

## జూన్ 5న కాంగ్రెస్‌లోకి 25మంది బిఆర్ఎస్ ఎంఎల్ఏలు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



జూన్ 5న 25 మంది బిఆర్ఎస్ ఎంఎల్ఏలు కాంగ్రెస్‌లోకి వస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశా రు. ఆ పార్టీ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపి అభ్యర్థులు కూడా తమ పార్టీలోకి వస్తామని తనను సంప్రదించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ మూడోసారి ప్రధాని అయితే దేశంలో ఎన్నికలే జరగవని, ఓట్ల కోసం ఆయన మతాల మధ్య చిచ్చుపెడు తున్నారని ఆరోపించారు. దేశం మొత్తం బిజెపి నాయకుల ఆధీనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. 'కెసిఆర్ చెప్పినన్ని అబద్ధాలు ప్రపంచంలో ఏ నేత కూడా చెప్పలేదు. అధికారంలోకి వస్తే దళితుడిని సిఎం చేస్తానని గులాబీ అధినేత లక్షసార్లు చెప్పారు. గత ఎన్నికల్లో నల్లధనం తెస్తామని ప్రచారం చేసి గెలిచిన మోడీ, ప్రస్తుతం రాముని జపం చేస్తున్నారు. అదానీ, అంబానీ చేతుల్లో దేశ సంపద ఉంది.


మిగతా 8లో..

# ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీ నెరవేర్చలే

- కమలం ఎజెండాలో పేదల సంక్షేమమేది?
- అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్
- వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయం: గజ్వేల్, నర్సాపూర్, దుండిగల్‌లో మాజీ సీఎం కేసీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

"అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. మరోవైపు కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ఎజెండాలో పేదల సంక్షేమమే లేదు.." అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో అభివాదం చేస్తూ వెళ్లి.. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో రోడ్ షో, కార్నర్ మీటింగ్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్‌లో కేసీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీనీ అమలు పరచలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కరెంటు, తాగునీరు సమస్యలు తలెత్తాయని చెప్పారు. మల్లన్న సాగర్ నుంచి రైతులకు సాగునీరు అందించే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదన్నారు. అందరం కలిసి యుద్ధం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం నీళ్లు ఇచ్చేలా లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి పైసా లాభం చేకూర్చలేదని, ఆయన ఎజెండాలో పేదల సంక్షేమమే లేదని విమర్శించారు. ఢిల్లీలో



ధర్నా చేస్తున్న రైతుల ను చంపిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. యూపీ ఎన్నికలు వచ్చేసరికే రైతులకు సారీ చెప్పి.. మాఫీ చెప్పి వేడుకున్న వ్యక్తి మోడీ అని ఎద్దేశా చేశారు. ఏ ప్రధానమంత్రి కాలంలో దేశం దిగజారనంతగా దిగజారిపోయింద న్నారు. పదేండ్ల మోడీ పాలనలో ఎవరికి ఎలాంటి ఉపయోగమూ జరగలేదన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం హల్దీ వాగుపై, మంజీరా నదిపై పది చెక్ డ్యాములు నిర్మించానన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డబ్బులను ఇవ్వకుండా తిరిగి తీసుకుందని విమర్శించారు. సమాజంలో ఏ ఒక్క వర్గం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడం లేదన్నారు. అందరూ ఏకమై తెలంగాణను కాపాడుకోవాలన్నారు. తమ హయాంలో అందరికీ రైతుబంధు ఇచ్చామని, ఇప్పుడు వ్యవసాయం చేసినోళ్లకే ఇస్తామని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేను చేశానని, ముసలితనానికి కుసుమ గుడాలు అన్నట్టుగా 70 ఏండ్ల వయసులో ఏమి సాధిస్తానని మదన్ రెడ్డి కాంగ్రెసులోకి వెళ్లాడో చెప్పాలన్నారు. తన సర్వే ప్రకారం మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మెన్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మెన్ నహిముద్దీన్, జెడ్పీటీసీలు పబ్బ మహేష్‌గుప్తా, బభ్యానాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ చంద్రగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, నాయకులు చంద్రశేఖర్, రమణ గౌడ్, సత్యం గౌడ్, భిక్షపతి, సూరారం నరసింహులు పాల్గొన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దిగజారుస్తోంది..: మల్కాజిగిరిలో కేసీఆర్ హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుస్తోందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని దుండిగల్ రోడ్‌షోలో ప్రసంగించారు. బీజేపీని గెలిపిస్తే విదేశాల్లోని నల్లధనం తెచ్చి ప్రతి ఇంటికీ రూ.15లక్షలు ఇస్తామని మోడీ అన్నారని, ఎవరికైనా వచ్చాయా అని ప్రశ్నించారు. అంతర్జాతీయంగా విశ్వగురువు అని ప్రచారం చేసుకునే మోడీ.. విశ్వం మొత్తం మీద దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
09-05-2024
2

## చెక్ పోస్టులు, నిఘా బృందాల పనితీరును పరిశీలించిన అబ్జర్వర్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఎన్నికలలో ప్రలోభాలను నిలువరించేందుకు వీలుగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు డీ.ఎం. నెమ్జీ విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను సందర్శించడంతో పాటు నిఘా బృందాల (ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి టీం) పనితీరును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలిస్తున్నారు. పోలింగ్ కు సమయం సమీపించడంతో తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే బుధవారం మాధవనగర్ లో కొనసాగుతున్న చెక్ పోస్టు తనిఖీ చేశారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన నాటి నుంచి ఇప్పటివరకు ఎంత మొత్తంలో అక్రమ నగదు, వస్తువులు, మద్యం నిల్వలు స్వాధీనం చేసుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీల వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న నిఘా బృందాల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలింగ్ కు సమయం సమీపించిన నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు నగదు, మద్యం పంపిణీ జరిగే అవకాశాలు ఉన్నందున గట్టి నిఘా కొనసాగించాలని అబ్జర్వర్ సూచించారు. ముఖ్యంగా సాధారణ సమయాలకంటే ప్రస్తుతం పెద్ద మొత్తంలో మద్యం రవాణా జరిగే అవకాశాలు ఉన్నందున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. అబ్జర్వర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

## ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కు అధికారుల ప్రశంసలు




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఎక్సైజ్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సాయి శ్యామ్ ను ఆ శాఖ అధికారులు ప్రశంసించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో ఇటీవల జరిగిన మెగా లోక్ అదాలత్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రోహిబిషన్ ఆండ్ ఎక్సైజ్ స్టేషన్ నిజామాబాద్ హెడ్ కానిస్టేబుల్ సాయి శ్యామ్ ను ప్రిన్సిపాల్, డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల చేతుల మీదుగా వసంత పత్రం అందచేశారు. ఈ ప్రశంస పత్రంతో ప్రోహిబిషన్ ఆండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డిని, జిల్లా ప్రోహిబిషన్ ఆండ్ ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హెడ్ కానిస్టేబుల్ సాయి శ్యామ్ ను డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, జిల్లా ప్రోహిబిషన్ ఆండ్ ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## కాంగ్రెస్ లో చేరిన మాజీ కౌన్సిలర్ పెరక స్వామి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ 3వ వార్డు మాజీ కౌన్సిలర్ పెరిక స్వామి బీఆర్ఎస్ ను వీడి బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాషా మోహినుద్దీన్, కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి లు ఆయన నివాసంలో పెరక స్వామికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మీర్ నజీర్ అలీ, ధూప్ సింగ్, నాయకులు దాము, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్.

చికిత్సపొందుతూ మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఏ ఎస్ ఐ. గంగాధర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి.తెడ్డు పోషన్న వయస్సు 70 సంవత్సరాలు, మామిడిపల్లి గ్రామమనికి చెందిన వ్యక్తి,మాక్లూర్ మండల బోర్గం కె లో నివాసముంటున్నాడు. మృతుడు 30.04 2024 నాడు బోర్గం(కె)గ్రామం వైపునుండి నడుచుకుంటూ మానిక్ బండార్ వస్తున్నాడు. రోడ్డు దాటుచుండగా ఎ పి 25 హెచ్ 9159 నంబరుగల ద్విచక్రవాహనం పై, వాహనదారుడు ఆర్మూర్ నుండి నిజామాబాద్ వైపు అతివేగముగా, అజాగ్రత్తగా నడిపిస్తు,తెడ్డుపోశెట్టిని ఢీకొట్టాడు.దీనితో మృతుని తలకు, బలమైన గాయాలు కావడముతో, వెంటనే చికిత్సనిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించారు.అప్పడినుండి చికిత్స పొందుతూ, 07.05.2024 రాత్రి 7.30 గంటలకు మృతి చెందాడని,. తెడ్డు నడిపి గంగాధర్ పిర్యాదు మేరకు, తదుపరి చర్యల నిమిత్తం,కేసు నమోదు చేసి, దర్యాప్తు చెప్పటామని, మాక్లూర్ ఎ ఎస్ ఐ గంగాధర్ తెలిపారు.

## నేడు ఆర్మూర్ కు డాక్టర్ విశారదన్ మహారాజ్ రాక

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ హాజరవుతున్నట్టు ఎంపీ అభ్యర్థి కే. సుమన్ తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కండెల సుమన్ ఎన్నికల ప్రచార సభ ఆర్మూర్ లో అంబేద్కర్ చౌరస్తా వద్ద సాయంత్రం 5లకు కార్నర్ మీటింగ్ రోడ్ షో నిర్వహించనున్నట్లు నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి కే. సుమన్ తెలిపారు. ఈ రోడ్ షో సభకు ముఖ్య అతిథులుగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ హాజరుకానున్నారని, పార్లమెంట్ పరిధిలో ఉన్న ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలను, అభిమానులను, బీసీ, ఎస్సి, ఎస్టీ, ప్రజస్వామ్య వాదులు



అంతా సభకు హాజరై సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## పద్మశాలీలకు పెద్దపీట వేసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే

**కెసిఆర్ ప్రభుత్వంలో పద్మశాలి సంఘాలకు రూ.8 కోట్లకు పైగా ఇచ్చాం**

**బీడీ పెన్షన్లు, బతుకమ్మ చీరల తయారు అప్పగించి ఉపాధి కల్పించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిది**

**భారీ మెజార్టీతో బాజిరెడ్డి గోవర్ధన్ గెలిపించుకునే అవకాశం మళ్ళీ వచ్చింది**

**బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పద్మశాలిలకు పెద్దపీట వేసింది కేసీఆరే అని భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ విజయ లక్ష్మి గార్డెన్స్ లో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆద్వర్యంలో పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వంలో పద్మశాలీలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకున్నారన్నారు. పద్మశాలి కులస్తులకు కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ చీరాల తయారీ, బీడీ పెన్షన్లు ఇచ్చి ఆదుకున్నారని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిజామాబాద్ అర్బన్ లో నేను ఎమ్మెల్యేగా పద్మశాలి సంఘాలకు రూ. 8 కోట్లకు పైగా అభివృద్ధి నిధులు మంజూరు చేశానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బీడీ పెన్షన్లు బంద్, చీరల తయారీ బంద్, రైతుబంధు, కళ్యాణ్ లక్ష్మి అన్నింటిని బంద్ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు మొదలయ్యాయని, రైతు పంటలు ఎండిపోతున్నాయని, హైదరాబాదులో కరెంటు లేక సాఫ్ట్వేర్ రంగం కుప్పగోలుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యాడన్నారు. ఇప్పటికైనా ప్రశ్నించే గొంతును గెలిపించుకుంటే ఢిల్లీలో సైతం మాట్లాడే అవకాశం కలుగుతుందన్నారు. ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఉండేవని ప్రస్తుతం సంక్షేమ పథకాల ఊసే ఎక్కడ కనిపించడం లేదన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలిపించేందుకు అర్బన్ లో పద్మశాలీల సత్తా ఏంటో చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, ఎమ్మెల్సీ ఎల్వి రమణ, మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్, నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గజ్జెటి వెంకట నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఎనగందుల మురళి, గుండయ్య, సత్యపాల్, పులగం హన్మాండ్లు, యాదగిరి, సిరిగాదా ధర్మపురి, చింత మహేష్, భాస్కర్, నాగభూషణం, శివ, పూర్ణ, భూమేష్, రవి, మెగా శ్రీను, పద్మశాలి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా బాజిరెడ్డిని గెలిపించుకుంటే ఢిల్లీలో ప్రశ్నించే గొంతుక మనదవుతుంది

**ప్రజా సమస్యల పట్టించుకోని కాంగ్రెస్, బిజెపిలకు తగిన బుద్ధి పాఠం చెప్పాలి**

**6 గ్యారంటీలు గోవింద, పసుపు బోర్డు గోవింద అబద్దాలతోనే పబ్బం గడుపుతున్న ఇరు పార్టీలు**

**మళ్లీ మార్పు కావాలి, బిఆర్ఎస్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు**

**ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి**

**నిజామాబాద్ అర్బన్**

**మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ఢిల్లీలో ప్రశ్నించే గొంతుక మనది కావాలి అని అనుకుంటే నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా బాజీరెడ్డిని గెలిపించాలని, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని, ప్రజలంతా ఏకమై ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి పాఠం చెప్పాలని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. మాజీ శాసనసభ్యుడు గణేష్ బిగాల నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 40వ డివిజన్ గౌతమ్ నగర్ ఆటో స్టాండ్ నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు పార్లమెంట్ ఎలక్షన్ల ద్వారా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటే ఢిల్లీలో సైతం ప్రశ్నించే గొంతు మనది అవుతుందన్నారు. 6 గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తే, బిజెపి ఎంపీ అరవింద్ పసుపు బోర్డు పేరుతో మోసం చేసి ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమి చేయలేకపోయారన్నారు. ప్రజలు ఆరు గారంటీల పేరుతో మోసపోయామని తెలుసుకొని మళ్లీ మార్పు రావాలి, బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాల ద్వారా నిరుపేద ప్రజలకు అండగా ఉండేదని అవి ప్రస్తుతం కనుమరుగైన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రౌడీ రాజ్యం రాజ్యమేలుతుందని, రైతు రాజ్యం ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడన్నారు. అందుకే ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండునీతు కిరణ్, 40వ డివిజన్ అధ్యక్షుడు మెతుకు శివకుమార్, ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, రవి చందర్, తడ్కల్ శ్రీను, గాండ్ల లింగం, గోవింద్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంగోజి పేట్ గ్రామంలో బిజెపి నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కి మద్దతుగా బాన్సువాడ మండలం సంగోజిపేట్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని శ్రీనివాస గార్గే ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను,పథకాలను, తీసుకురావడం జరిగిందని అన్నారు. ఆయుష్మాన్ భారత్ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం, ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ, ఉపాధి హామీ కూలీలకు 300 రూపాయలు కూలి, ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల ఉచిత బియ్యం పంపిణీ, అయోధ్య రామాలయ నిర్మాణం,ఓసి లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్, ప్రతి పంటకు వరికి మద్దతు ధర పెంచడం, రైతులకు 6000 రూ. ల పెట్టుబడి సహాయం, గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీలు, బాత్రూంలు,వీధి దీపాలు, లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు .భారతదేశం మునుముందు కూడా శరవేగంగా అభివృద్ధి చెందాలంటే దేశంలో ప్రధానిగా నరేంద్ర మోడీ నే మూడవసారి కూడా ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోనాపురం సాయిబాబా,ఎక్స్ ఎం పి టి సి దావుగారి డాకయ్య, నాయకులు ముత్యాల సాయిబాబా, నాగరాజు, సంజీవరావు, చీకట్ల రాజు, రాజాసింగ్, నాంపల్లి శ్యామ్, రమేష్, వినోద్, విశాల్, తోపాటు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడు, మచ్చలేని మనిషి జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ప్రజా సేవకుడు, మచ్చలేని మనిషి జీవన్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి 45 సంవత్సరాలుగా నిత్యం ప్రజా సేవలో ఉండటంతో పాటు ఎటువంటి మచ్చ లేకుండా ప్రజల మనిషిగా పనిచేస్తూ నిస్వార్థ నాయకుడిగా ఉన్నారని,మరొకవైపు బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న ధర్మపురి అరవింద్ జిల్లా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అది పసుపు బోర్డు ఏర్పాటు కానీ, రైతులకు గిట్టుబాటు ధరను కల్పించడంలో కానీ, నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడంలో కానీ విఫలమయ్యారని ప్రజల్లో నిత్యం మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉపన్యాసాలు ఇస్తూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని అన్నారు.దేశంలో కూడా గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ దేశంలో ఉన్న ప్రజాధనాన్ని కొద్దిమంది ధనవంతులకు అప్పగిస్తూ ప్రజా సమస్యలను విస్మరించారని,సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మర్చిపోయారని,ధరలను అదుపు చేయకుండా ప్రజల జీవన ప్రమాణాలను పడిపోతున్నాయని, వీటికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబాతు తిరుగుబాటు చేయకుండా రామాలయం నిర్మాణం, హిందూ ముస్లింల మధ్య తగువు కాలను తెరమీద తెచ్చి రాజకీయ ప్రయోజనాలను పొందటానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.అందువల్ల బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు,నూర్జహాన్, వెంకటేష్,శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు వై. గంగాధర్,సుజాత,జంగం గంగాధర్,నన్నే సాబ్,కొండ గంగాధర్,కటారి రాములు, నరసయ్య, అనసూయ, నాయక్ వాడి శ్రీనివాస్,హైమద్,సూరి తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవేణు, గడుగు గంగాధర్,నరాల రత్నాకర్,రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (09-05-24)f_times of varha main (13-2).qxd 5/9/2024 6:15 AM Page 3



# మనకు మంచి రోజులు వస్తాయి

### అప్పుడు అన్ని మిత్తితో సహా చెల్లిస్తాం...
### కార్యకర్తలు, అభిమానులు, ధైర్యంగా ఉండండి...
### మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి భరోసా...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

మనకు మంచి రోజులు వస్తాయి అప్పుడు అన్ని మిత్తి తో సహా చెల్లిస్తాం.. బారాస కార్యకర్తలు, అభిమానులు, ధైర్యంగా ఉండండి.. మీకు అండగా పోచారం కుటుంబం ఉందని మాజీ స్పీకర్, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి బారాస కార్యకర్తలకు, అభిమానులకు, భరోసా కల్పించారు. బుధవారం బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడానికి నిరాకరించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, బెదిరించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంటనే శ్రీనగర్ గ్రామానికి వెళ్లి యువకుని కుటుంబానికి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారాస కార్యకర్తలను, అభిమానులను, బలవంతంగా అదిరించి, బెదిరించి, కాంగ్రెస్ పార్టీలో కలుపుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కలుస్తేనే బెల్ట్ షాపులు నడుస్తాయి, మొరం ఇసుక, వ్యాపారం నడుస్తుందని, ప్రభుత్వ పథకాలు వస్తాయని లేకుంటే గ్రామాలలో తిరుగనివ్వమని యువకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు, అరాచకాలు, మితిమీరిపోతున్నాయని అన్నారు. మాకు, మా గ్రామానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన దేవుడు స్థానిక నాయకుడు మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి అని, మేము ఎల్లప్పుడూ ఆయన నాయకత్వంలో పనిచేస్తాం అని, ప్రజా నాయకుడు, ప్రజా సేవకుడు, పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంటే ఉంటామని, మేము ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ మారము, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోమని కరాకండిగా చెప్పిన యువకుల పై స్థానిక ఎంపీపీ రెచ్చిపోయి చుట్టం చూపుగా వచ్చిన నాయకుడి అండదండతో తన అనుచరులను పంపించి, బారాస కార్యకర్తల మీద దాడులకు పాల్పడి, బెదిరించడం జరిగిందని అన్నారు. అంతటితో ఆగకుండా అక్రమ కేసులు పెట్టించారని అన్నారు .కొట్టింది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అయితే, కేసు నమోదు చేసింది బి ఆర్ఎస్ కార్యకర్తల మీద అని అన్నారు. ఇది ఎక్కడి న్యాయం.. ఇది ఎక్కడి పరిపాలనా.. అని ఆయన ప్రశ్నించారు? బారాస కార్యకర్తలకు, అభిమానులకు, ఎలాంటి ఆపద ఉన్న నేను ఇక్కడే ఉంటాను. నెలకు 25 రోజులు బాన్సువాడ లోనే ఉంటాను. మీరు ఫోన్ చేయడమే ఆలస్యం అరగంటలో మీ ముందు ఉంటానని భరోసా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తను నా కుటుంబ సభ్యుడిగా నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉన్నన్ని రోజులు బారాస పార్టీ నాయకుల కార్యకర్తల వెంట్రుక కూడా పీకలేరు అంటూ ఘాటుగా స్పందించారు. అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు విర్రవీగుతున్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న, స్థానికంగా బాన్సువాడ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా, మీ బిడ్డగా నేను ఉన్న ,ఎవరో భయపడద్దని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బారాస నాయకులు అభిమానులు, ఉన్నారు.

## బీర్కూరు మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పార్లమెంట్ ఎన్నికల ముమ్మర ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడబీ

బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్కూరు మండలం బైరాపూర్, సాంబ పూర్, మల్లాపూర్, బీర్కూర్ గ్రామాలలో బుధవారం బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కూలీలను కలిసి మాట్లాడారు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం డబ్బులను అయన ఎంత త్వరగా కూలీలకు అందే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం కూలీలకు ఉచితంగా పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మే 13న నిర్వహించే జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో హస్తం గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సురేష్ షట్కర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామీణ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో మౌలిక వసతుల కల్పనలో గత పాలకులు విఫలమయ్యారు

### ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి గుర్రపు మచ్చెందర్.....



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కనీస మౌలిక వసతుల కల్పనలో గత పాలకులు విఫలమయ్యారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గుర్రపు మచ్చేందర్ ఆరోపించారు. బుధవారం ఆయన బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని పి ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో జహీరాబాద్ పార్లమెంట్ను పాలించిన నాయకులు, బడా బాబులు, ధనవంతులు , అభివృద్ధిని పక్కనపెట్టి, వారి అక్రమ సంపాదనను కాపాడుకోవడానికి పరిమితమయ్యారని విమర్శించారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో పేద ప్రజలు ఎక్కువగా ఉన్నారని, వారి అభివృద్ధికి అవసరమగు చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించి, పేదరికం నిర్మూలించి, యువతకు, గ్రామీణ మహిళలకు, ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కల్పించే చట్టాలను అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గతంలో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో సైకిల్ యాత్ర చేపట్టి పార్లమెంట్ సమస్యలను అవగతం చేసుకున్నా నా ని తెలిపారు. తన సైకిల్ యాత్రకు జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడానికి రాజకీయాల్లోకి అడుగు పెట్టానని అన్నారు. ఈనెల 13 నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించి, ఆశీర్వదించి, పార్లమెంటుకు పంపాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కనీస మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థలలో అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. అధికార, ప్రతిపక్ష, విపక్ష ,పార్టీల అభ్యర్థులు తమ ధన బలాన్ని ,అధికార బలాన్ని, అండగా పెట్టుకొని విస్తృతంగా ముమ్మర ప్రచారం చేపడుతున్నారని, వారికి దీటుగానే తాను కూడా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు, కార్యకర్తల, సంపూర్ణ సహకారంతో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలలో నీ అన్ని మండలాలలో, గ్రామాలలో, విస్తృతంగా పర్యటించి ముమ్మార ప్రచారం చేపడుతున్నారని వివరించారు. ప్రజల నుండి స్పందన బాగా వస్తుందని, తాను తప్పకుండా ఎంపీగా గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, ఉన్నారు.

## పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలి

### సెక్టోరల్ అధికారుల శిక్షణ తరగతుల్లో అబ్జర్వర్, కలెక్టర్


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఈ నెల 13న కొనసాగనున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సెక్టోరల్ అధికారులు కృషి చేయాలని నిజామాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ఎన్నికల సెక్టోరల్ అధికారులకు మలి విడత శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. శిక్షణ తరగతులకు ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ విచ్చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సెక్టోరల్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, పరిశీలించాల్సిన విషయాలపై అంశాల వారీగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని హితవు పలికారు. ఇదివరకు కూడా ఇవే బాధ్యతలను నిర్వర్తించాం కదా అనే భావనతో విధులను ఎంతమాత్రం తేలికగా తీసుకోకూడదని, ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తలు సూచించారు. ఎవరైనా విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శిస్తూ నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా ఈ.వీ.ఎంల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, పక్కాగా నిబంధనలు పాటించాలని అన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందే ఉదయం ఆరు గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని, పోలింగ్ బృందంలోని అధికారులు, సిబ్బంది అందరూ హాజరయ్యారా లేదా అన్నది చూసుకోవాలని, పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రిని సక్రమంగానే అందించారా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. అదనపు పోలింగ్ సామాగ్రిని తమ వద్ద అందుబాటులో ఉండేలా సెక్టోరల్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందించిన బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవడం, చెక్ చేయడం వంటివి చేయకూడదని అన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ ప్రారంభం అయ్యేలా చూడాలని, ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి మాక్ పోల్ జరిపించాలని సూచించారు. మాక్ పోల్, పోలింగ్ ప్రక్రియల సందర్భంగా ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, సెక్టోరల్ అధికారులు వెంటనే స్పందించి తమ వద్ద రిజర్వ్ లో ఉంచిన యూనిట్లను సమకూర్చాలని సూచించారు. యూనిట్లు మార్చడానికి ముందు



ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందాన్ని సంప్రదించి వారికి సమస్యను వివరించాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని వెంటదివెంట ఎన్ కోర్ యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. 17-సి డాక్యుమెంట్, పీ.ఓ డైరీ, విజిట్ షీట్, మాక్ పోల్ సర్టిఫికేట్, 17 కాలమ్ ప్రొఫార్మా వంటివి తప్పులు లేకుండా సక్రమంగా పూరించేలా పరిశీలన జరపాలన్నారు. పోలింగ్ ముగిసిన మీదట ఈవీఎంలను జాగ్రత్తగా రిసెప్షన్ సెంటర్లకు చేర్చాలని, వాటిని సరిచూసుకుని స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచే వరకు సెక్టోరల్ అధికారులు అక్కడే అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. సెక్టోరల్ ఆఫీసర్లు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందుగానే క్షేత్రస్థాయిలో సందర్శించి, మౌలిక వసతులను పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పీ.ఎస్ లో టెంట్లు సరిపడా వేశారా లేదా అన్నది గమనించాలని, ఓటర్లు క్యూలో నిల్చునే ప్రాంతమంతా కవర్ అయ్యేలా టెంట్ ఉండాలన్నారు. అదేవిధంగా తాగునీరు, టాయిలెట్, విద్యుత్ వసతి, ఫ్యాన్లు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హితవు పలికారు. పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన టేబుళ్లు, కుర్చీలు, ఇతర ఫర్నీచర్ సమకూర్చుకున్నారా అన్నది పరిశీలించాలని, ర్యాంపు సరిగా ఉండేలా, వీల్ చైర్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంతో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా అన్నది గమనించాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సాకేత్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.


## బొర్లం గ్రామంలో బారాస నాయకుల పార్లమెంట్ ఎన్నికల విస్తృత ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలోబాన్స్ వాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, బాన్స్ వాడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పోచారం భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు బారాస పార్టీ జహిరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కి మద్దతుగాఈ వి ఎమ్ ప్యాడ్ లో కారు గుర్తు ను చూపిస్తూ, 214వ భూత్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బోర్లం గ్రామంలో జోరుగా గడప గడప తిరుగుతూ, కారు గుర్తు కు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లోబోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పెద్ద పెట్లోళ్ల పర్వం రెడ్డి, బోర్లం బారాస నాయకులు కార్యకర్తలు పుట్టి లక్ష్మణ్ ,సయ్యద్ జలీల్, మన్నె చిన్న సాయిలు, బొంబాయి హన్మాండ్లు,సింగరి సంతు, సునుగురు సత్యం ,జగ్గా ఆనంద్ కుమార్,ఎర్రోళ్ల బాలు, గులా దుర్కి గంగారాం,సయ్యద్ అమిన్ ,జోగోళ్ళ మోహన్, సయ్యద్ వహిద్, బేగరి కొత్తపల్లి సాయిలు ,జె. హన్మంత్, పోతురాజు సాయిలు, పాల్గొన్నారు.

## బారాస నాయకుల పార్లమెంట్ ఎన్నికల ముమ్మర ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం 3 వ వార్డు, 18 వ వార్డ్ లలో పార్టీ అభ్యర్థిఅయినటువంటి గాలి అనిల్ కుమార్ కి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి కోరడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో బారాస సీనియర్ నాయకులు మహమ్మద్ ఎజస్ , బాబా , వార్డ్ కౌన్సిలర్ . ఎంఏ హకీమ్ , 18వ వార్డు అధ్యక్షులు కుమ్మరి శివ కుమార్, .4 వ వార్డు అధ్యక్షుడు అమర్ . ,మెయిన్ , ఇలియాస్ ఖాన్ , 3 వా వార్డ్ కన్వీనర్ ఎండి ఇలియాస్, హలీం ,పీరు భాయ్, లింబాద్రి, తో పాటు తదితర బారాస నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

## బీర్కూర్ మండల కేంద్రంలో బారాస నాయకుల పార్లమెంట్ ఎన్నికల ముమ్మర ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ పట్టణం లో బుధవారం జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అయిన గాలి అనిల్ కుమార్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పట్టణం లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఆవారి గంగారాం , ఎంపీటీసీ సందీప్ పటేల్ ,యువజన విభాగం అధ్యక్షులు మియపురం శశికాంత్ , కో ఆప్షన్ సభ్యులు అరిఫ్ ,పట్టణ అధ్యక్షులు దుంపల రాజు , కార్యదర్శి కొరిమె రఘు ,నాయకులు రాజు పటేల్ , మన్నాన్ ,మేకల రాములు, ప్రశాంత్ , తదితరులు, పాల్గొన్నారు.

## వచ్చే విద్యా సంవత్సరం కూడా కొనసాగించండి



### ప్రిన్సిపాల్ కు అతిథి అధ్యాపకుల వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత కొన్ని సవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న తమను వచ్చే విద్యా సంవత్సరంలోనూ కొనసాగించాలని అతిథి అధ్యాపకులు కోరారు. బుధవారం నిజామాబాద్ నగరం లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎలాంటి ఇంటర్వ్యూలు లేకుండా అవకాశం కల్పించాలన్నారు. ప్రిన్సిపల్ కు వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం నాయకులు గంగాధర్, సంతోష్ కుమార్, మహేష్ కుమార్, చంద్రిక, రమ్య, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

## మాయమాటలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మకండి



టైమ్స్ ఆఫ్ వార్త మెండోరా


దూదిగా గ్రామంలో పార్లమెంటు ఎన్నికల ప్రచార భాగంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వము ఎంతవరకు అమలు చేసినాయని ప్రజల ఆలోచించవలసిందిగా ప్రజలను మోసం చేసే ప్రభుత్వాన్ని నమ్మవద్దని ప్రజల కోసం పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రజలు ఉద్దేశించి మాట్లాడినారు టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థులను బాజిరెడ్డి గోవర్ధన్ నిజాంబాద్ పార్లమెంటు అభ్యర్థిగా అమూల్యమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రజల కోరడమైనది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు మండల ప్రెసిడెంట్ టిఆర్ఎస్ నాయకులు గ్రామ టిఆర్ఎస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు

TIMES OF VARTHA (09-05-24)f_times of varha main (13-2).qxd 5/9/2024 6:15 AM Page 4


టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
09-05-2024


# పూటకో సర్వే రోజుకో రిపోర్ట్ కన్ఫ్యూజన్‌లో కార్యకర్తలు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



ఉమ్మడి మెదక్ జిల్లాలో రోజురోజుకు ముగ్గురు ఎంపీ అభ్యర్థుల మధ్య జోరుగా ప్రచారాలు మొదలయ్యాయి. సోషల్ మీడియా పొలిటికల్ సర్వే రిపోర్ట్ లతో ఊగి పోతోంది.యూట్యూబ్, ఫేస్ బుక్, ట్విట్టర్,ఇన్ స్టా, త్రెడ్, వాట్సాప్, టెలిగ్రాం ఏది ఓపెన్ చేసిన గెలుపెవరిది..?అనే క్యాప్షన్ తో థంబినైల్ కనిపిస్తోంది.. ఇలా మెల్లిగా ఓ సర్వే రిపోర్టును జనంలోకి వదులు తున్నారు.మారిన పరిస్థితు లంటూనే తాము అనుకున్న పార్టీకి ఎడ్జ్ ఇచ్చేస్తున్నాయి కొన్ని సర్వే సంస్థలు. ఇందు కోసం తమ రిపోర్ట్ ను మార్కెట్ లోకి వదిలేందుకు యూట్యూబ్ చానళ్లను మెయింటేయిన్ చేస్తున్నాయి. ఎక్కువ మంది సబ్ స్క్రైబర్లున్న సంస్థలకు ప్యాకేజీలు ఇస్తూ వాళ్ల చానల్ లో ప్రసారం చేయిస్తున్నాయి.ఈ సర్వేలన్నీగందరగోళంగా.పరస్పర భిన్నంగా ఉ ంటున్నాయి.ఇంతకూ ఎవరు గెలుస్తారు..? అనేది పక్కన పెడితే తాము అనుకున్న, తమను హైర్ చేసుకున్నలీడర్ కే చివరకు జై కొడుతున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఓట్లశాతాన్ని జోడిస్తూ.ఇప్పుడు మారిన ట్రెండ్ అని తమకు అనుకూలంగా ఉన్నవారికి పట్టం కట్టేస్తూ. ప్రతికూల అంశాలను ఏకరువు పెడుతూ.. మొత్తానికి తమ యూట్యూబ్ చానల్ లో ఆ లీడర్ ను గెలిపించే స్తున్నారు.కానీ ఓటరు మదిలో విషయాన్ని మాత్రం చెప్పడం లేదన్న విమర్శ లున్నాయి.గెలిచే అవకాశం ఉ న్న వ్యక్తిని ఓడి పోతున్నట్టు.రకరకాల పోలరైజేషన్ ను జనా ల్లోకి వదిలి గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తుండటం గమనార్హం.రాష్ట్రంలోని అనేక సర్వే సంస్థలు ఒక హిడెన్ ఎజెండాతో పనిచేస్తునే వాదన బలంగా వినిపిస్తున్న మాట.ఓవరాల్ స్టేట్ సర్వే పేరుతో మొదట ఒకటి వదిలి పెడుతున్నారు. ఇంతలోనే ఎవరైనా అభ్యర్థి సదరు సంస్థను సంప్రదించి తమ సెగ్మెంట్ లో పరిస్థితి ఏమిటని అడిగితే.ప్యాకేజీ తీసుకొని ఆ ఒక్క సెగ్మెంట్ వీడియోను రెడీ చేసి సామాజిక మధ్యమాల్లో పెడు తుండటం గమనార్హం.రీల్స్,షాట్స్ రూపంలో మొబైల్ తెరవగానే మనకు దర్శన మిస్తున్నాయి.ఇలా అన్ని సెగ్మెంట్లలో ప్రముఖ పార్టీల నుంచి ఈ తరహా ప్యాకేజీలు నడుస్తున్నట్టు సమాచారం.సోషల్ మీడియా వేదికగా సాగుతున్న సర్వేల్లో నిజమెంత..?అనేది ఫలితాలు వస్తేనే తేలిపోనుంది.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించి, పట్టం కట్టండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి గెలిపించి, పట్టం కట్టాలని లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా బుధవారం పట్టణంలోని ఒర్రెగడ్డ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వ హయంలో పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి, ప్రజల జీవితాలు కుందేలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తన సాధ్యమని తెలిపారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హస్తం గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మారేపల్లి రవీందర్, వీరమల్లు, కోటిలింగం, ఎండి బాబా, మోటపలుకుల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్యామల గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

### తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేష్ చారి, కౌన్సిలర్ ప్రియలత, రాము గౌడ్ ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో దాదాపు లక్ష మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 లోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ ప్రకటించనున్నారని తెలియజేశారు.

## ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఈ నెల 13న పోలింగ్

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి




బుధవారం .జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ పట్టణం హవేలీగన్ పూర్ మండలం తహసిల్దార్ నారాయణ, బి ఎల్ వో స్వాతి, సూపర్వైజర్ సంతోష్ కలెక్టర్ కు ఓటర్ సమాచార స్లిప్ ను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఓటు హక్కు గురించి ప్రజలకు తమ సందేశాన్ని వినిపిస్తూ మెదక్ పట్టణం హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ పోలింగ్ కేంద్రం 211 లో తన ఓటు హక్కును నమోదు చేసుకున్నట్లు ఓటర్ స్లిప్ తీసుకోవడం జరిగిందని ఈనెల 13వ తేదీ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకుంటానని తెలియ జేశారు.- ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఓటర్లు అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని కులం, మతం, జాతి, ప్రాంతం వంటి ప్రలోభాలకు గురవ్వకుండా స్వచ్ఛందంగా ప్రతి ఓటరు ఈ నెల 13 వ తేదీన పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ప్రాముఖ్యత కలిగినదన్నారు. అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఓటు పాముఖ్యతను గుర్తించి అర్హులైన అందరూ ఎన్నికల్లో ఓటు వేసేలా చైతన్యపర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.మే 13వ తేదీన ఎన్నికల సెలవు ఇంట్లో ఉండేందుకు కాదని, బయటకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఎల్లయ్య మృతదేహం లభ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లాలో సంచలనం సృష్టించిన సూర్యాపేట రూరల్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు, మాజీ మావోయిస్టు వడ్డే ఎల్లయ్య మృతదేహం జగ్గయ్య పేటలో లభ్యమైంది. పథకం ప్రకారం ఎల్లయ్యను హత్య చేసిన అనంతరం జగ్గయ్యపేట మండలం బండి పాలెం గ్రామ శివారులో దగ్గర మృతదేహాన్ని నిందితులు కాల్చే ప్రయత్నం చేసినట్లు సమాచారం. మంటలు పెద్దగా వ్యాపించడంతో భయపడి ఆ మంటలను చల్లార్చి అక్కడే గుంత తీసి తవ్వి పెట్టినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం జగ్గయ్యపేట తాహసిల్దార్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. నేరస్తులు నేరం తప్పించుకునేందుకు ఎల్లయ్యను హత్య చేసిన అనంతరం చేపల లారీలో విశాఖపట్నం తరలించి సముద్రంలో పడేసినట్లు గతం లో చెప్పిన విషయం తెలిసిందే.

## సహ చట్టానికి విలువలేదా..

### అధికారులు మారిన నిర్లక్ష్యం మారని తీరు..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ డివిజన్ లోని ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహించిన అధికారులు బదిలీపై వెళ్లిన బోర్డులపై నూతన అధికారుల పేర్లు మాత్రం కనిపించడం లేదు. సహచట్టానికి విలువ ఇవ్వాలని ఉన్నతాధికారులే రాష్ట్ర స్థాయిలో గుర్తించి విలువ ఇస్తున్న క్రింది స్థాయి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వ కార్యాలయాల్లో కొట్టచ్చినట్లు కనిపిస్తుంది. బోధన్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల్లో సమా చార హక్కు చట్టం అధికారులకు సంబంధించిన సమాచారం స్పష్టంగా లేకుండా పోతుంది. ఒకవేళ ఉన్నా పాత అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు ఉ ంటున్నాయి. అధికారులు మారినా బోర్డులపై వివరాలు మార్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. బోధన్ పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో సమాచార అధికారిగా పనిచేసిన బెలిగె రాజశేఖర్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో సుదర్శన్ బాధ్యతలు చేపట్టి సుమారు మూడు నెలలు అవుతున్న పేరు మార్చలేదు. ఎడపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు మారి సంవత్సరాలు గడుస్తున్నా అదే పేరు కొనసాగుతుంది. అధికారులు మారిన సమాచార హక్కు చట్టం బోర్డులపై పేర్లు మాత్రం మార్చలేదు. అధికారులు బదిలీపై వెళ్లి నెలలు,సంవత్సరాలు కావస్తున్నా బోర్డులపై పేర్లు అలాగే ఉండడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు ఎవరిని సంప్రదించాలో అయోమయానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి ప్రస్తుతం పనిచేస్తున్న అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లను బోర్డులపై ఉ ండేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆదరించండి.. ఆశీర్వదించండి.. ఎంపీగా గెలిపించండి



### వేల్పూరులో ప్రజలను అభ్యర్థించిన కాంగ్రెస్ పార్టీ

### ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆదరించండి.. ఆశీర్వదిం చండి... ఎంపీగా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గం లోని వేల్పూర్ మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ లో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి స్థానిక నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ తో కలిసి కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి, బీఅర్ఎస్ నాయకులను కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది ఏ అభివృద్ధి అయినా సంక్షేమ పథకమైన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంద న్నారు. పదెళ్ళ బీ అర్ ఎస్ పాలనలో రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయలేదన్నారు. టిఆర్ఎస్, బిజెపి ఏ సంక్షేమ పథకాలు అందించే అవకాశం లేదని ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తుందని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టులో భాగమైన 21 ప్యాకేజీ పనులు పూర్తి చేయలేక పోవడంతో సాగునీరు అందలేదన్నారు. రీడిజన్ పేరుతో పనుల్లో మరింత జాప్యం చేశారని, రైతులు పదేళ్ల నుంచి ఏటా రెండు పంటలు కోల్పోయారన్నారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు అయిన ప్రశాంత్ రెడ్డి పదేళ్ల నుంచి 21 ప్యాకేజీ పనులు ఎందుకు పూర్తి చేయించలేకపోయారు అని నిలదీశారు. ఏడాది కాలంలో 21 ప్యాకేజీ పనులు పూర్తిచేసి సాగు నీరు అందించే బాధ్యత నాది అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. అరవింద్ ఐదేళ్ల కాలంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. నిజాంబాద్ పార్లమెంటు ను కవిత అభివృద్ధి చేయలేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని రాజకీయాలకతీతంగా గత ఎన్నికల్లో అరవింద్ కు మద్దతు తెలిపి గెలిపిస్తే ఐదేళ్ల కాలంలో అరవింద్ చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. అరవింద్ పసుపు బోర్డ్ ఏర్పాటు చేస్తానని చెప్పి ఐదేళ్లు గడుస్తున్నప్పటికి పసుపు బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు. వరికి ప్రత్యామ్నాయమైన పంట చెరుకు సాగుకు మద్దతుగా ఉన్న చక్కెర ఫ్యాక్టరీని 2015లో టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిందన్నారు. చక్కెర కర్మగారాలు సహకార రంగంలో ఏర్పాటు చేస్తే రైతులపై మరింత భారం పడుతుందన్నారు. చక్కెర కర్మగారాలు పునరుద్ధరించాలని ప్రతి శాసన సభ మండల సమావేశాలు మాట్లాడినానని గుర్తు చేశారు. రైతులపై భారం పడకుండా చక్కెర కర్మాగారాలను ప్రభుత్వ నిర్వహణలో చేపట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని చక్కర కర్మగారాలు పునరుద్ధరించేందుకు మంత్రివర్గ సంఘం ఏర్పాటు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేసే పార్టీ అని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఉచిత విద్యుత్తు అందజేస్తుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలు ఎక్కడైనా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారా చెప్పాలన్నరు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులను రుణ విముక్తులను చేసేందుకు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తుందని తెలిపారు. బిజెపి మాత్రం రైతులకు రుణమాఫీ చేస్తే సోమరిపోతులు అవుతారని అంటు.. బడా వ్యాపారవేత్తలకు మాత్రం లక్షల కోట్లు మాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ పంట నాటికి రెండు లక్షల పంట రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉ చిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం అన్నారు. రూ.500 లకు సిలిండర్ అందజేస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, సంక్షేమ పథకాలు అందని ప్రతి ఒక్కరికీ వివరాలు సేకరించి, అందరికీ పథకాలు అందిస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని, గత ప్రభుత్వం బీడీ కార్మికులకు పీ ఎఫ్ పై ఆంక్షలు విధించడంతో కొంత మందికే పెన్షన్ వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎటు వంటి ఆంక్షలు లేకుండా పెన్షన్ అమలు చేస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటు నవ వధువుకు తులం బంగారం అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా గల్ఫ్ కార్మికులను బిజెపి గానీ, బీ అర్ ఎస్ గానీ ఒక్క రూపాయి సాయం చేయ లేదన్నారు. గల్ఫ్‌లో మృతి చెందిన కార్మికులను ఆదుకునేం దుకు ఉమ్మడి రాష్ట్రంలో లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించినామన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఆర్థిక సాయం ఎత్తేశారని, కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ కార్మికుల కుటుం బాలను ఆదుకునేందుకు రు.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. జీవితంలో చివరికి వచ్చిన.. ఆదరించండి.. ఆశీర్వదించండి.. ఎంపిగా గెలిపిం చండని జీవన్ రెడ్డి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 09-05-2024


# ఎన్ని కోట్లు ఇస్తే మెదక్ ఎంపీ సీటు ఇచ్చిండు కేసీఆర్

**కెసిఆర్ కౌంటర్ కు రఘునందన్ రావు రికౌంటర్**

**నేను దుబ్బాకలో ఓడిపోతే కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోలేదా**

**కూతురు నిజాంబాద్‌లో, కెసిఆర్ కామారెడ్డిలో చెల్ల లేదు కదా.!**

**కేటీఆర్ ఎంపిగా ఎందుకు ముందుకు రాలేదు.**

**వెంకట్రాంరెడ్డి ఎన్ని కోట్లు ఇస్తే సీటు ఇచ్చినవ్**

**పోలీసులతో డబ్బులు పంపిణీ చేసి గెలిచింది నిజం కాదా..?**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

జిల్లా బీజేపి కార్యాలయంలో మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. నిన్న కేసీఆర్ తనపై మాట్లాడిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. రఘునందన్ రావు దుబ్బాక లో ఓడిపోతే కేసీఆర్ కామారెడ్డి లో ఓడిపోలేదా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులతో డబ్బులు పంచి గెలిచినా కేసీఆర్ కి సిగ్గు ఉండాలని, వెంకట్రామిరెడ్డి ఎన్ని కోట్లు ఇస్తే కేసీఆర్ మెదక్ సీటు ఇచ్చాడని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ కి తెలంగాణ పౌరుషం ఉంటే వేంకటేశ్వర స్వామి ఆలయంకి వచ్చి డబ్బులు పంచలేదని ప్రమాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ కామారెడ్డి ల్లో, కూతురు నిజామాబాద్ లో చెల్లలేదు.. కొడుకు ఎంపీ గా పోటీకి ముందుకు రాలేదని, వెంకట్రామిరెడ్డి కెసిఆర్, హరీష్ రావు కి బినామీ కాదని చెప్పాలన్నారు రఘునందన్ రావు. రఘునందన్ రావు మెదక్ ఎంపీ గా గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మిమ్మల్ని శ్రీ కృష్ణ జన్మస్థలానికి పంపడం ఖాయమని, రాధా కిషన్ రావు కేసీఆర్ డబ్బులు ఇచ్చి గెలిచాడని చెప్పలేదా..? అని ఆయన అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ పౌరుషం ఉంటే డబ్బులు పంచలేదని వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. టీఆర్ఎస్‌లో పనిచేసిన నాయకులకు కేసీఆర్ ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కేసీఆర్ కామారెడ్డిలో, కూతురు నిజామాబాద్‌లో చెల్లలేదని.. కొడుకు ఎంపీగా పోటీకి ముందుకు రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్ రావుకు వెంకట్ రాంరెడ్డి బినామీ కాదని చెప్పాలని డిమాండ్ చేవఆరు. కేసీఆర్‌కు వెంకట్ రాంరెడ్డి ముద్దు అయితే శ్రీకాంత్ చారి తల్లికి ఎందుకు సీటు ఇవ్వలేదన్నారు.

## ట్యాంకర్‌తో మంచినీళ్లు సరఫరా..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు మండలం మేఘ్య తండా గ్రామంలో త్రీఫేస్ కరెంటు లేక బావులలో ఊటలు లేక తాగడానికి ఇంటి అవసరాలకు నీళ్లు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ట్యాంకర్లతో నీళ్లు పోసి పాలన వచ్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు కానీ నీళ్ల సమస్యలు కానీ లేకుండా ప్రజల పక్షాన రైతుల పక్షాన నిలబడినటువంటి కెసిఆర్ ప్రభుత్వం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గ్రామాలలో సమస్యలు మొదలయ్యాయి ప్రజలను పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు ఇప్పటికైనా ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల ది అలాగే నాయకులదాని డిమాండ్ చేస్తూన్న గ్రామ మాజీ వార్డు సభ్యులు బాదావత్ సురేష్

## యావత్ పెన్షన్ దారుల మద్దతు కాంగ్రెస్ పార్టీ కే...

**ముత్తినేని వీరయ్య రాష్ట్ర చైర్మన్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం**



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

ముత్తీనేని వీరయ్య కార్పొరేషన్ చైర్మన్- తెలంగాణవికలాంగుల సహకార సంస్థ, చైర్మన్, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం, రాష్ట్ర చైర్మన్ పేరిక కుల కార్పొ రేషన్ సాధన సమితి కుల రాజకీయ ఐక్యత సకల జనుల మద్దతు తో పాటు వికలాంగులు, వితంతువులు , వృద్దులు ఒంటరి మహిళలు, ఫించన్ దారులు పెరిక కులస్తులు మద్దతు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి హస్తం గుర్తు కే చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గేలిపించాలి పార్లమెంట్ ఎన్నికల తర్వాత వికలాంగులకు 6000/-, వితంతువులకి, వృద్దులకు, ఒంటరీ మహిళ లకి, కల్లు గీత చేనేత కార్మికులు కి 4000 పెన్షన్ రాబోతుంది. పెరిక కులం తో పాటు మిగతా కులాలకు కార్పొరేషన్లు ఎర్పాటు చేసి కులాల అభ్యున్నతికి తోడ్పడి లకి కాంగ్రెస్ ప్రభుత్వం అత్మ బంధువు అయిందన్నారు. బిజెపి బీసీ, ఎస్ సి, ఎస్‌టి , వికలాంగుల రిజర్వేషన్ ఎత్తి వేయాడానికి కుట్ర చేస్తుంది తెరాస , బిజెపి లు విచ్చిన్న శక్తులు తెరాస బిజెపి లు చీకటి మిత్రులు కెసిఆర్ ,కేటీర్ , హరిశ్ రావు ,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు మొలతాడు కట్టి ఉంటే ఈ క్రింది అంశాలపై బహిరంగా చర్చకు రండి అని సవాల్ చేశారు. బడుగు, బలహీన వర్గాల, వికలాంగుల,వితంతువుల,వృద్ధుల ,లిఒంటరి మహిళల, పెరిక కులస్తుల ఆత్మబంధువు అయిన కాంగ్రెస్ కే మన ఓటు పెరిక కులస్తుల మద్దతు కాంగ్రెస్ కే ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా లో పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించాలని పుట్టపాక గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖఅధ్యక్షులు గజం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథి లుగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తీనేని వీరయ్య,ఈ సభకి సకల జనులతో పాటు పెరిక కులస్తులు తో పాటు వికలాంగులు, వితంతువులు, వృద్దులు, ఒంటరి మహిళలు, కల్లు గీత, చేనేత కార్మికులు పెరిక కులస్తులు సభ కీ ముఖ్య అతిథిగా వికలాంగుల ముత్తి నేని వీరయ్య విజయ సంకల్ప యాత్ర -2లో భాగంగా పార్లమెంట్ కి వచ్చిన నేపథ్యం లో హాజరైనారు. వీరయ్య మాట్లాడుతూ వికలాంగులు , వితంతువులు, వృద్దులు, ఒంటరి మహిళలు ఫించన్ దారులు అందరికీ నేనెప్పుడూ కుటుంబ సభ్యుడు లాగా, తోబుట్టువు లాగా ఉంటాను ఏ సమస్య వచ్చిన, ఏ అవసరము ఉన్నా నేను అండగా ఉంటాను వికలాంగుల కి , వితంతువు లకీ, వృద్దులకు, కళ్ళు గీత కార్మికుల కి మొదట పెన్షన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వికలాంగులకు ప్రభుత్వ హెూం హాస్టల్ లు, విద్య లో, ఉద్యోగం లో రిజర్వేషన్ల ను ఇచ్చింది కాంగ్రెస్ అని,వికలాంగులకు, ఆసరా లేని వృద్దులకు, వితంతువుల కి ఇండ్లలో రిజర్వేషన్ ఇచ్చింది వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ అని,కార్పొరేషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ అని,వికలాంగులకు , వితంతువులకి, వృద్దులకు 35 కేజీల బియ్యం అంత్యోదయ కార్డు ఇచ్చింది కాంగ్రెస్ అని, ఉపాధి హామీ పథకాన్ని తెచ్చింది కాంగ్రెస్ అన్నీ ఇలా ఎన్నొ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు .

# అకాల వర్షానికి అన్నదాత బతుకులూ.. ఆగమాగం..

**ఉమ్మడి మెదక్ జిల్లాలో నలుగురు మృతి**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మండే వేసవిలో కురిసిన అకాల వర్షంతో ఉమ్మడి మెదక్ జిల్లా వాసులు వణికారు. ఈదురుగాలులు, ఉరుములు, పిడుగుల తో కూడిన వర్షం కారణంగా జిల్లాలో నలుగురు వ్యక్తులు మృతి చెందారు. పండ్ల తోటలు, కూరగాయల తోటలకు భారీ ఎత్తున నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాలకు అమ్మటానికి తెచ్చిన వడ్లు నీటిలో మునగడంతో రైతన్నలకు తీవ్ర నష్ట కలిగింది. విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిపోవటతో చాలా ప్రాంతాల్లో గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. విద్యుత్ పునరుద్ధరణకు చాలా సమయం పట్టింది.

**పిడుగుపడి మరో ఇద్దరు..**

సిద్దిపేట జిల్లాలోని కుకునూరుపల్లి మండల కేంద్రంలో రైతు కుమ్మరి మల్లేశం (36) పై పిడుగు పడటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. బావి దగ్గరికి వెళ్లిన మల్లేశం వర్షం రావటంతో చెట్టుకింద నిలుచున్నాడు. పిడుగు పడటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మల్లేశంకు భార్య ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. మరో సంఘటనలో పశువుల మేపటానికి వెళ్లిన రైతు బోయిని పాపయ్య (52) పిడుగుపాటుతో మరణించాడు. సంగారెడ్డి జిల్లాలోని అందోల్ మండలం ఎర్రారం గ్రామానికి చెందిన బోయిని పాపయ్య ఊరి చివర పశువులను మేపుతున్నాడు. ఆ ప్రాంతంలో ఉరుములుతో కూడిన వర్షం వస్తుండటంతో పాపయ్య మీద పిడుగు పడింది. ఈ సంఘటనతో పాపయ్య జేబులో ఉన్న ఫోన్ భారీ శబ్దంతో పేలిపోయింది. దీంతో అక్కడిక్కడే మృతి చెందాడు



**గోడ కూలి ఇద్దరు మృతి...**

గోడ కూలిపోవడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి, రాయిలాపూర్ గ్రామాల్లో జరిగింది. కోళ్ల ఫారం కోసం గోడను కడుతున్న ఇద్దరు కార్మికులు అదే గోడ కింద మరణించిన హృదయవిదారక సంఘటన పలువురుని కదిలించింది. మృతులను సుబ్రహ్మణ్యం (41), మాదాసు నాగు (36)గా గుర్తించారు. సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం నాగదర్ గ్రామానికి చెందిన రైతు వడ్డే మొగులయ్య కు చెందిన మూడు మేకలు పిడుగుపాటుతో మరణించాయి. రూ. 30 వేల నష్టం జరిగిందని రైతు వాపోయాడు.

## బీజేవైఎం పట్టణ అధ్యక్షుడి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా పట్టణం లోని ఔరంగాబాద్, అవుసులపల్లి, హౌసింగ్ బోర్డు,లో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు నిమ్మల రాకేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో ప్రచారాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ పాల్గొని దేశంలో బిజెపి 400 సీట్లు గెలుస్తుందని అందులో మెదక్ పార్లమెంట్ కచ్చితంగా ఉంటుందని, మెదక్ ప్రజలంతా బిజెపి వైపే ఉన్నారని, రఘునందన్ రావు గారితోనే మెదక్ అభివృద్ధి చెందుతుందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రాహుల్, అధికార ప్రతినిధి చాట్ల నరేందర్,చాల్ల సత్యం,షేకుల్,సన్నీ, బబ్లు, చిన్న, రాజేష్, పురుషోత్తం, ఆంజనేయులు మరియు బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది..

## ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం చేపట్టిన బిఆర్ఎస్ నాయకులు

**మజ్జిగ ప్యాకెట్లు పండ్లు పంపిణీ చేసిన మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బాల్ రెడ్డీ**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో చల్మెడ బిఆర్ఎస్ అధ్యక్షుడు రాగుల బాబు మరియు మండల ఎంపీటీసీ పోరం అధ్యక్షుడు బాల్ రెడ్డి సమక్షంలో చలిమెడ గ్రామంలో నడుస్తున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి మజ్జిగ ప్యాకెట్లు పండ్లు పంపిణీ చేసి మెదక్ ఎంపీ అభ్యర్థి అయిన వెంకట్ రామ్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల మహేష్, ఆకుల మైపాల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత వర్నిలో కాంగ్రెస్ నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్స్ వాడ నియోజకవర్గం వర్ని మండలం పాత వర్ని గ్రామములో జాహిరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్ గెలుపు కొరకు ఓటర్ల కు చేతి గుర్తుకు ఓటు వేయాలని అవగాహన కల్పిస్తూ ఇంటింటికి ప్రచారం చేస్తున్న నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు, పాల్గొన్నారు.



## డబ్బులు పంచుతున్న బిఆర్ఎస్ నాయకులపై కేసు



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం పట్టణ ప్రాంతంలో ఒక లాడ్జిలో ఎన్నికల్లో పంపిణీ చేయడానికి సామాగ్రి దాచారన్న ఫిర్యాదుతో పోలీసులు రామేంపేట పట్టణంలో ఓ లాడ్జిలో తనిఖీలు చేపట్టారు. లాడ్జిలో ఒక గదిలో పెద్ద మొత్తంలో చీరలు, పంజాబీ డ్రెస్ లూ, అంగి ముక్కలు లభ్యమయ్యాయి. ఎఫ్ఎస్‌టి సభ్యుడు భూపతి మాట్లాడుతూ పంజాబీ డ్రెస్ మెటీరియల్ 204 పీసులు, చీరలు 202, అంగి ముక్కలు 196, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## రేపే రాహుల్ గాంధీ జన జాతర సభ

**సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కొండ సురేఖ**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నర్సాపూర్

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలో రేపు జరగబోయే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ జనజాతర సభ ప్రాంతాన్ని మంత్రి కొండా సురేఖ, మెదక్ పార్లమెంట్ ప్రత్యేక పరిశీలకులు, కేరళ మంత్రి సురేష్ పర్యటించారు. ఈ బహిరంగ సభ నేపథ్యంలో బహిరంగ సభ ప్రాంతం తో పాటు ఎలిప్యాడ్, మరియు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు .

TIMES OF VARTHA (09-05-24)f_times of varha main (13-2).qxd 5/9/2024 6:15 AM Page 6



# మతోన్మాద బిజెపిని ఓడించాలి

### సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె మతోన్మాద బిజెపినీ ఓడించాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు అన్నారు బుధవారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సిపీయం మండల జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు బిజెపి 10 సంవత్సరాల పాలనలో పేదలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు .నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఎకౌంట్ లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పినేటికీ చేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం నిర్వీర్యం చేస్తూ అక్రమంగా అప్పనంగా అంబానీ,అదాని లకు కట్టబెడుతుందని ఆరోపించారు. పేద ప్రజలపై నిత్యవసర వస్తువుల భారం మోపిందన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీరని నష్టం చేకూర్చిందన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రైతాంగం ఏడాది పాటు పోరాటం చేసి సాధించుకున్న డిమాండ్లను నేటికీ పరిష్కారం చేయలేదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కార్పొరేట్ శక్తులకు అమ్మిందిని రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు పదేపదే చెబుతున్నారని రాజ్యాంగం స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని తీసుకొస్తామని చెప్పడం ఎంతవరకు సబబు అన్నారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందని చెప్పారు మతోన్మాద బిజెపికి ఓట్లు లేని నల్లగొండ లో ఎలా గెలుస్తారని ప్రశ్నించారు అవకాశవాద రాజకీయాలకు పాల్పడే ఎంతటి వారినైన ప్రజలు తగిన బుద్ధి చెప్పడం కాయం మని హెచ్చరించారు. అనంతరం రావి పహాడ్ గ్రామంలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని నామవరం గ్రామానికి చెందిన కత్తుల వీరస్వామి తో పాటు పలు కుటుంబాలకు చెందిన వారు వివిధ పార్టీలకు రాజీనామా చేసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు సమక్షంలో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాలలో చేరారు. వారికి ఆయన ఎర్రజెండా కప్పి సి పి యం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు,కిన్నెర పోతయ్య, కక్కిరేణి సత్యనారాయణ, సోమ గాని మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘంమండల నాయకురాలు జంపాల స్వరాజ్యం నాయకులు ఎలిగే వెంక రెడ్డి దోసపాటి శ్రీను, ఎర్రబోయిన మల్సూర్, గుగులోతు కృష్ణ, బాపనపల్లి నాగయ్య, కత్తుల వీరస్వామి,బి. వెంకటేశ్వర్లు,కోడిలింగయ్య, ములకలపల్లి మల్సూర్, చాట్ల ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుల పై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనల పై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనల ను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ధాన్యం రవాణా ఆలస్యం కావొద్దు

### జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

ధాన్యం రవాణా ఆలస్యం కావొద్దని, లారీలలో ధాన్యం రవాణా చేస్తున్నపుడు ఆలస్యం అయితే సహించనని అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు అధికారులకు తేల్చి చెప్పారు. బుదవారం స్థానిక కూల్చారం మండలంలోని సత్య సాయి రైస్ మిల్, నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామం లో ఉన్న వేంకటేశ్వర రైస్ మిల్ ,నర్సాపూర్ మార్కెట్ యార్డు ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేసి రవాణా చేసే సందర్భం లో లారీలు ఆలస్యం అయితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు సిబ్బంది ఉన్నారు.

# రఘు వీర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింట ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె బుధవారం మండల పరిధిలోని రాఘవ పురం స్టేజి గ్రామం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలంటే కేంద్రం లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాల్సిన అవసరం ఉందని చెప్పారు గడిసిన పది సంవత్సరాలుగా మోది బి జె పి పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు చూడలేదని రోజుకో మహిళ సజీవ దాహనం అవుతున్నారని అందుకు మన కండ్ల ముందే మణిపూర్ ఘటనలు ఉన్నాయని మతం పేరుతో కులం పేరుతో దేవుని పేరుతో మనుషుల మధ్య చిచ్చు లు పెట్టి అధికారం చేజిక్కించుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. తెలంగాణ లో బి అర్ యస్ కు కూడా స్థానం లేదని జ్యోస్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో జడ్పీటిసి పంధిళ్ళ పల్లి పుల్లారావు యం పి పి ఆశ తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బయ్య నారాయణ మాజి సర్పంచ్ ఎల్లయ్య కాంగ్రెస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# పోస్టల్ బ్యాలెట్ వినియోగం రెండు రోజులు పొడిగింపు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 10 వ తేదీ వరకు పొడిగించి నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఉన్న తేదీని మే 10 వ తేదీ వరకు పొడిగిస్తూ ఎన్నికల సంగం బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ నియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయాల్లో రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బాలేట్ వినియోగానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆయా శాఖల పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తప్పని సరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. అధికారులు సిబ్బంది పోస్టల్ బాలెట్ వినియోగంపై ఫోకస్ చేయాలని ఆయన పేర్కొన్నారు. విధుల నిర్వహణలో ఉల్లంఘన జరిగితే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, 134 ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పోస్టల్ బాలెట్ కేంద్రంలోని హెల్ప్ డెస్క్, విధులు నిర్వహించే సిబ్బంది ఎన్నికల సంగం ఉత్తర్వులు మేరకు యథా విధిగా విధులకు హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు.

### ఎంసిఎంసీ మీడియా సెంటర్‌ను పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకుడు

# సమీర్ మాధవ్ కుర్కోటి



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికల నియమావళిలో భాగంగా బుదవారం కలెక్టరు కార్యల యంలోని ఏర్పాటు చేసిన ఏంసిఏంసి మీడియా సెంటర్‌ను సాధారణ పరిశీలకులు పరిశీలిం చారు. జిల్లాలో చెక్ పోస్టుల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరాల రికార్డింగ్ పనితీరు ను పరిశీలించారు . " సి " విజిల్ లో వచ్చిన పిర్యాదులు ,వాటి పరిష్కారాలు , టీమ్ పనితీరు, మీడియాలో వచ్చే వార్తలు , పేడ్ న్యూస్, పత్రికాప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ నియోజక వర్గం లో ఉన్న బ్యాంక్ అకౌంట్ సమాచారం , ఒకేసారి పెద్ద మొత్తం లో డబ్బు జమైన వారి అకౌంట్ సమాచారం, వాటి వివరాలు ఇప్పటివరకు సీజ్ అయినా డబ్బు,మద్యం ,నమోదు అయిన కేసుల వివరాలు , అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో నోడల్ అధికారులు ,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి శక్తులను ఓడించి ఇండియా కూటమిని గెలిపించండి

### న్యూ డెమక్రసీ జిల్లా కార్యదర్శి మండాది ప్రభాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె ఈ నెల 13 న జరుగ బోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి శక్తులను ఓడించి ఇండియా కూటమికి పట్టం కట్టాలని న్యూ డెమక్రసీ జిల్లా కార్యదర్శి మండాధి డేవిడ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామం లో ఏర్పాటు చేసిన న్యూ డెమొక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలను హిందూ మతం పేరుతో చీల్చుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి జైశ్రీరామ్ నినాదాన్ని నెత్తికెత్తుతుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం సామాన్యులకు ఒరగబెట్టింది ఏమీ లేదని, కార్పొరేట్ శక్తులకు ఆదాయాన్ని పెంచే విధానాలను రూపొందించిందన్నారు. సామాన్యుల ఆదాయాలు తగ్గి ఆదాని, అంబానీలు ఆస్తులు పెరిగాయని, అధిక ధరలు నిరుద్యోగం, పేదరికం ఈ దేశాన్ని పట్టిపీడిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్లులో కవులు, కళాకారులు మీటింగ్ పెట్టుకుంటే బీజేపీ అనుబంధ సంస్థలైన ఏబీవీపీ అదే విధంగా టిఎస్ డి ఎఫ్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారాన్ని బిజెపి కార్యకర్తలు అడ్డుకుంటున్నారని , ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్టియన్ ముస్లింలపై హిందూ మతం పేరుతో దాడులు కొనసాగిస్తున్నారని మణిపూర్ లో, అత్రాస్ లో మహిళలపై దాడులు జరుగుతున్నాయని, రాజ్యాంగాన్ని మత ప్రతిపాదికన మార్చాలని చర్చ చేస్తున్నారని విమర్శించారు. మూడు నల్ల రైతు చట్టాలను, 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ధారాధత్తం చేయుటకు పూనుకున్నారన్నారు. ఇలాంటి దుర్మార్గమైన పరిపాలన కొనసాగించిన బిజెపిని ఓడించాలని, ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ ను తిరస్కరించాలని, ఇండియా కూటమి బలమైన అభ్యర్థులను గెలిపించాలని, మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కాకి మోహన్ రెడ్డి, ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామా నర్సిరెడ్డి, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి నరసక్క, గ్రామ కార్యదర్శి పొడపంగి ముత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. బుధవారం పట్టణంలోని 3,4,6,14,17,18,24 వార్డులలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ, ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు అందించి, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్నారు. మే 13న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, కాకా వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు, గడ్డం వంశీకృష్ణ హస్తం గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎన్నికల ఇంచార్జ్ గద్దెల హైమావతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్, గుడ్ల రమేష్, సాల్వాజి ప్రభాకర్, నేరువట్ల శ్రీనివాస్, గడ్డం రజిని, సంగి సంతోష్, కనకం రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్‌లకు గుణపాఠం చెప్పండి

### ఆది జాంబవంతుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ఎస్సీ వర్గీకరణ పై రెండున్నర దశాబ్దాలుగా మోసం చేస్తున్న బిజెపి, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పాలని ఆది జాంబవంతుల సంఘం అధ్యక్షుడు వాసాల శంకర్ ప్రధాన కార్యదర్శి బీదునూరి శంకర్ లు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ, మే 9న స్థానిక శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న ఆది జాంబవంతుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలు గా వర్గీకరించాలని రెండున్నర దశాబ్దాలుగా పోరాడుతున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పట్టించుకోలేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉ న్నటువంటి బిజెపి రాజ్యాంగంతో పాటు రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని మండిపడ్డారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చూస్తున్నారన్నారి ఆరోపించారు. అదే విధంగా పదేళ్ల బిజెపి పాలనలో దళితులపై దాడులు పెరిగాయని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు చాలా కీలకమని, కేంద్రంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే చాలా ప్రమాదపకర పరిస్థితులు నెలకొంటాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తాము ప్రగతిశీల ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతునిస్తున్నామని తెలిపారు. మాదిగల ప్రధాన డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ ముందుంచబోతు న్నామన్నారు. ఈ సమావేశానికి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హాజరు అవుతున్నా రని, వారికి పలు సమస్యలు విన్నవిస్తామన్నారు. ప్రధానంగా పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలని దీనితోపాటు మాదిగ భవన్ సైతం ఏర్పాటు చేయాలని కోరుతామన్నారు. అదేవిధంగా పట్టణంలో తోళ్ల పరిశ్రమను ప్రారంభించాలని విన్నవిస్తామని తెలిపారు. ఈ సమ్మేళనానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ ఓదెలు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక ప్రసాద్, ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య లు హాజరవుతున్నారు. ఈ సమ్మేళనానికి మాదిగ కుటుంబాలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కంబాల రాజ నర్సు, కార్యదర్శి పోషం, ప్రచార కార్యదర్శి దాసరి ఎల్లారం, నాయకులు రేగుంట రాజన్న, నాయిని శంకర్, ఆసం కొమ రన్న, బచ్చలి భీమన్న, రాజారం తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (09-05-24)f_times of varha main (13-2).qxd 5/9/2024 6:15 AM Page 7



## బిఆర్‌యస్ అభ్యర్థిని గెలిపించాలి

### కోదాడ నియోజక వర్గ ఇంఛార్జి కటికం సత్తయ్య గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె నల్ల గొండ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి ని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోదాడ నియోజక వర్గ ఇంఛార్జి కటికం సత్తయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బల్లుతండా గ్రామంలో బి అర్ యస్ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశం లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఉండటం తో అనేక జీవజాతులు ఈ దేశం లో జీవనం సాగిస్తున్నయని ఇటీవల కొన్ని మతోన్మాద శక్తులు భారత దేశం ప్రతి పౌరుని కి ఉండబడిన స్వేచ్ఛ ను హరించి వేస్తున్న ఘటనలు ప్రస్తుతం మనకు విధితమేనని ఆరోపించారు లౌకిక శక్తులు ఈ దేశం లో పరిపాలన చేయాల్సిన అవసరం ఉందని మతోన్మాద శక్తులకు మరొక సారి అవకాశం కల్పించడం తో యావత్ రాజ్యాంగం ప్రమాదం లో చిక్కుకునే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి ఒక్కరు ఆలోచన చేసి బి ఆర్ యస్ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి నీ అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌యస్ మండల అధ్యక్షులు శీలం సైదులు ఆరెలిలింగారెడ్డి కోదాడ నియోజకవర్గం మాజి సర్పంచ్ లు భుక్య గాంధీ గుగులోత్ శంకర్ తదతరులు పాల్గొన్నారు.

## ఎరుకల నాంచారమ్మ జాతరను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



కాకతీయ రాజులు సుమారు 800 ఏళ్ల క్రితం నిర్మించిన ఎరుకల నాంచారమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు బుధవార ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ములుగు జిల్లా వెంకటాపూరం మండలం రామానుజపురం గ్రామంలో మే 23 నుండి నిర్వహించూ నాంచారమ్మ జాతరకు జిల్లాలోని ఎరుకల కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ జాతరకు రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రజలతో పాటు చుట్టుపక్కల నాలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా నాంచారమ్మ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాముఖ్యత కల్పించి, భక్తుల సౌకర్యార్థం నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లోకిని రవి, జిల్లా కోశాధికారి సార్ల సంపత్, మండల అధ్యక్షుడు సార్ల రాజమల్లు, మండల ప్రధాన కార్యదర్శి కండ్లి సంజీవ్, ఉపాధ్యక్షుడు దుగ్యాల సంపత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనరాదు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి

ఇటీవల మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారి వలన పార్టీలో గ్రూప్ తగాదాలకు ఆస్కారం కలగడంతో చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు వారిని పార్టీ కార్యక్రమాల్లో, ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు నీలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిరకుంట గ్రామం మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమరయ్య లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిర్రకుంట గ్రామానికి చెందిన ఎనమందుల సతీష్, వారి అనుచరులు గ్రామంలో ఇటీవల గ్రామంలోని కాంగ్రెస్ నాయకులకు ఎవరికి తెలియకుండా, ఎవరికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. వారితో పార్టీలో గ్రూప్ రాజకీయాలకు దారి తీయడంతో పార్టీకి చెడ్డపేరు రావడం జరుగుతుందని తెలిపారు. అందువలన ఎమ్మెల్యే వివేక్ ఆదేశాల మేరకు ఎనగందుల సతీష్, వారి అనుచరులను పార్టీ కార్యక్రమాల్లోనూ, ఎన్నికల ప్రచారంలోను పాల్గొన్న రాదని సూచించారు.

## కాంగ్రెస్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



కాంగ్రెస్ పార్టీ తోనే దేశ అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద తిరుమల్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని 9వ వార్డులోని 33,35 పోలింగ్ బూతులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. పెద్దపల్లి ఎంపీగా వంశీకృష్ణ విజయం సాధిస్తే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, కాకా వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు, యువకుడు, పారిశ్రామికవేత్త గడ్డం వంశీకృష్ణ హస్తం గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్, రాధారపు రాంబాబు, బిరుదుల ప్రదీప్, నీలం చిరంజీవి, రామిల్ల రాయమల్లు, నల్లాల లింగమూర్తి, మహిళా నాయకురాలు బిరుదుల లావణ్య, నీలం అనిత, రవళి, ఈలాల నవ్యశ్రీ, బిరుదుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఓటర్ల చూపు చామల కిరణ్ కుమార్ రెడ్డి వైపు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్



కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి



బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

తెలంగాణ రాజకీయాల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రత్యేకత వేరు. లోక్ సభ ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైన వేళ భువనగిరి నియోజకవర్గం మరింత రసవత్తరంగా మారింది. భువనగిరి ఎంపీ సీటు కాంగ్రెస్ ఖాతాలో ఉండగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం హవా కొనసాగింది. ఈసారి తాము ఎలాగైనా గెలవాలంటూ బి ఆర్ ఎస్ పార్టీ వ్యూహాలు రచిస్తుండగా సిట్టింగ్ స్థానాన్ని మళ్లీ నిలుపుకోవాలంటే గట్టి పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ పక్క వ్యూహాలు రచిస్తుంది. మరోవైపు బిజెపి పార్టీ కూడా భువనగిరిపై సీటుపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా క్యామ మల్లేష్, బిజెపి పార్టీ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ ప్రధాన పార్టీల అభ్యర్థులుగా బరిలో నిలిచారు.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని చెప్పుకోవచ్చు.భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఇబ్రహీంపట్నం,మునుగోడు, నకిరేకల్,తుంగతుర్తి,ఆలేరు, జనగామ అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఓటర్ల సంఖ్య 16 లక్షల 28 వేల 33 మంది. ఇందులో పురుషులు ఎనిమిది లక్షల ఎనిమిది వేల 939 కాగా మహిళా ఓటర్ల సంఖ్య ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల 64 మంది ఉన్నారు. గతంలో భువనగిరి స్థానాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎలాగైనా తిరిగి పార్లమెంటు స్థానాన్ని తమ కైవసం చేసుకోవాలని గట్టి పట్టుదలతో ముందుకెళ్తుంది. కాంగ్రెస్ పార్టీ భువనగిరి టికెట్ పై పలువురి పేర్లు ముందుగా తెరపైకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సర్వేల ఆధారంగా గెలుపును దృష్టిలో ఉంచుకొని అందరి ఊహాగానాలను తలకిందులు చేస్తూ చివరికి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించడం,సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం, కోమటిరెడ్డి బ్రదర్స్ అండదండలు పుష్కలంగా ఉండడం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజల ఆధారభిమానాలు చూరాగొనడం,వివాదాలకు అతీతుడుగా మచ్చలేని రాజకీయ నాయకుడిగా పేరు ఉండడం, దీంతోపాటు పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కడ సభలు సమావేశాలు కార్నర్ మీటింగ్స్ రోడ్ షోలు చేపట్టిన భారీ సంఖ్యలో ప్రజలు హాజరు కావడం చామల కిరణ్ కుమార్ రెడ్డికి అన్ని విధాలుగా కలిసివచ్చే అంశంగా చెప్పవచ్చు.పార్టీకి విధేయులుగా ఉన్నవారు ఎవరో, టికెట్ ఇవ్వకపోతే ఇతర పార్టీలోకి మారిన జంపు జిలానీలు ఎవరో ప్రజలకు బాగా తెలుసునని వచ్చే ఎన్నికల్లో వారికి కర్రు కాల్చి వాత పెట్టేందుకు భువనగిరి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.ఇక బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన క్యామ మల్లేష్ గతంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించకపోవడంతో పార్టీ మారి బిఆర్ఎస్ పార్టీలోకి చేరడంతో ఆయనకు భువనగిరి టికెట్ కేటాయించింది.ఈ క్రమంలోనే బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీ లోకి చేరిన బూర నర్సయ్య గౌడ్ కు బిజెపి పార్టీ అధిష్టానం భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించింది.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వలసలు వెళ్లే నాయకులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ బలోపేతం చేయడానికి అహర్నిశలు కష్టపడి పని చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కే తమ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామనే గుసగుసలు వినిపిస్తున్నాయి.ఏది ఏమైనా పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల ఫలితాలు ఏ విధంగా ఉంటాయో ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో వేచి చూడాలి మరి.

# దేవాలయాల భూముల జోలికొస్తే ఖబడ్దార్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

దేవాలయాల భూములపై కన్నేసిన ఏ కబ్జాకోరు బాగు పడినట్లు చరిత్రలో లేదని, హిందూ ఆలయాల వైపు కన్నెత్తి చూసిన ఆలయాల భూములను కబ్జా చేయాలని మనసులో ఆలోచన తట్టిన తీవ్ర పరిణామాలు ఉంటాయని అటువంటి వారిని ని ఉపేక్షించే ప్రసక్తే లేదని ఖబర్దార్ దేవాలయాల భూకబ్జాదారులారా అంటూ బిజెపి ధార్మిక పరిషత్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ కరాటే కళ్యాణి, శ్రీ భువనేశ్వరి పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి, గాయత్రి పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీకాంతేంద్ర స్వామీజీ స్వామీజీ హెచ్చరించారు. బుధవారం సంతోష్ నగర్ లో రాష్ట్రీయ వానర సేన ఆలయాల భూముల కాపలాదారులు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాహిల్స్ లో హనుమాన్ దేవాలయం కూల్చివేసి అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని, నానక్ రామ్ గుడా లో ఉన్న రంగనాథ స్వామి దేవాలయం ఆర్కియాలజిస్టు డిపార్ట్మెంట్ ఆధీనంలో ఉంటే ఆ బోర్డులను తొలగించి అపార్ట్మెంట్ నిర్మించారాని, అత్తాపూర్ లో ఉన్న దేవాలయాలకు దిక్కేలేదని, జగన్నాథ స్వామి మఠానికి చెందిన భూములని, కోట్లాది రూపాయల విలువైన ఆలయాల భూములను కబ్జా చేసేందుకు రాజకీయాల్లోకి అడుగు పెట్టి ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా గెలుపొంది ఆలయాల భూములను కబ్జా చేయడమే తమ డీఎన్ఏ గా పెట్టుకున్నారని విమర్శించారు. హిందువుల మనోభావాలను గుర్తించి వారి అభివృద్ధికి ఎవరు పాటుపడతారో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వారికి ఓటు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒక అభ్యర్థి వందల ఎకరాల ఆలయాల భూముల కబ్జాకు పాల్పడ్డారని



అట్టి వారిని వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఓటు విలువైన పదునైన ఆయుధమని, నేను ఒక్కడిని ఓటు వేయకపోతే ఏమవుతుందిలే అని ధోరణి విడనాడి నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగేలా అందరూ తమ వంతు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కేడిపల్లి పీఠాధిపతి వెంకటేశ్వర చార్య స్వామి, వీరధర్మజపీఠం స్వామీజీ సిద్దిపేట వెల్కటూర్, వానర సేన జాతీయ అధ్యక్షులు నామ్ రామ్ రెడ్డి, వానర సేన రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా..

### ఎన్నికల రద్దీకి అనుగుణంగా టి ఎస్ఆర్ టిసి ప్రత్యేక బస్సులు..

### ఇరు రాష్ట్రాల ఆర్ టిసిలు ఏర్పాటు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో ఓటర్లను స్వస్థలాలకు తీసుకువెళ్లడం మా భాద్యత అంటున్నాయ్ ఆర్టీసీలు. ఏపీలో ఓటున్న నగరవాసులు వెళ్లేందుకు సరిపడా బస్సులను నడిపేందుకు టీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తున్నట్లు రంగారెడ్డి రీజియన్ మేనేజర్ బి.రాజు తెలిపారు. ఈ నెల 9 నుంచే ఏపీకి రద్దీ ఉంటుందని, శని, ఆదివారాల్లో ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఆ రెండు రోజులు సెలవుదినాలు కావడంతో సిటీ బస్సులను



దూర ప్రాంతాలకు వెళ్లేలా సర్దుబాటు చేస్తున్నామన్నారు. తెలంగాణలో పల్లెల్లో ఓట్లున్న వారు ఎన్నికల రోజు అక్కడికి వెళ్లేందుకు తెల్లవారుజాము నుంచి.. తిరిగి వచ్చేందుకు అర్ధరాత్రి వరకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఆర్.ఎం.రాజు తెలిపారు. ఇరు రాష్ట్రాల రవాణా సంస్థలు కలిపి రోజువారీ బస్సులకు అదనంగా 2 వేల వరకూ నడుపుతున్నామన్నారు. టీఎస్ఆర్టీసీతోపాటు ఈనెల 9 నుంచి 12 వరకు రోజూ నడిచే 352 బస్సులకు అదనంగా 500 బస్సులను నడుపుతున్నామని ఏపీఎస్ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కిషోర్‌నాథ్ తెలిపారు. అదనపు బస్సుల్లోనూ రిజర్వేషన్ సౌకర్యం ఉంటుంది. టీఎస్ఆర్టీసీ రోజూ నడిచే 3,450 బస్సులకు అదనంగా 1000కిపైగా బస్సులను సిద్ధంగా ఉంచుతోంది. 200 బస్సుల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రకటించింది.

## బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యం

### మందడి శ్రీనివాస్ రావు ఇంటింటి ప్రచారం...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కేపిహెచ్బి డివిజన్లోని 6వ ఫేస్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి అఖండ మెజార్టీతో విజయం చేకూర్చాలని డివిజన్ ప్రజలను కోరారు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్పల్లి నియోజకవర్గం లోని ముఖ్యంగా కేపీహెచ్బీ డివిజన్ కు నిధులు కొరత రాకుండా అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నారని అందుకనే రాగిడి లక్ష్మారెడ్డి కి డివిజన్ నుండి అఖండ మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు... కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, రాజేష్, పాతూరి గోపి, సాయి, వెంకట్ రెడ్డి, కట్టా నరసింగ రావు, నారాయణ రాజు, సన్యాసిరావు, రామస్వామి, శ్రీరామ్, సోమేష్, జగదీష్, ఈశ్వర్, ఎస్ ఎన్ రెడ్డి, జీఎం రావు, దీపక్ బిజు, శివ, సత్యనారాయణ రాజు, సురేష్ బి , వెంకటరమణ యాదవ్, గణేష్ నాయక్, త్రినాథ్, మెహబూబ్, రాజా వెంకటరావు, తిరుపతి, పెద్ది రాజు, శ్రీరామమూర్తి, ఏసుబాబు, అర్జున్ రావు, రాజు, రాందన్ నాయక్, భారతి, భవాని, లత, రమాదేవి, మల్లికాంబ, విజయ, హేమ, పద్మా రెడ్డి, పద్మవతి, సుబ్బలక్ష్మి, కుమారి, సుకన్య, సంగీత, జాన్ బీ, నగీన, అనురాధ, రాజేశ్వరి, వెంకటలక్ష్మి, కాంతమ్మ, లక్ష్మి, ఎస్ కె మున్ని పార్టీనాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు...

## భూదాన్ భూములను ప్రభుత్వం సంరక్షించి నిరుపేదలకు పంపిణీ చేయాలి

### సీఎం రేవంత్ రెడ్డికి సర్వోదయ మండలి ఆల్ ఇండియా కార్యదర్శి ఆందోజు రవీంద్ర చారి విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



అన్యాక్రాంతమవుతున్న భూదాన్ భూములను తెలంగాణ సంక్షేమం కోరే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిరక్షించి అర్హులైన ఇల్లు లేని నిరుపేదలందరికీ పంపిణీ చేయాలని సర్వోదయ మండలి ఆల్ ఇండియా కార్యదర్శి ఆందోజు రవీంద్ర చారి సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శ్రీ భూధాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆల్ ఇండియా సర్వ సేవా సంఘం (సర్వోదయ మండలి) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో తెలంగాణ పరోపకారులు వీరులను వీర వనితలను స్మరించుకుందాం వారి వారసులను సన్మానించుకుందాం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ నాటి తెలంగాణ పోరాట వీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ కల సాకారం అయిందని, ఆ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా వారి వారసులను గౌరవించుకోవడం ఆనందంగా ఉందన్నారు. వారి పోరాటాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆ మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. వారి త్యాగాలు నేటి తరానికి తెలియాలంటే పాఠ్యాంశాల్లో వారి జీవిత చరిత్రను పొందుపరచవలసిన అవసరం ఉందన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.కోర్టు లిటిగేషన్స్ ఉన్న భూములను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని భూదాన్ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేసి నిరుపేదలకు పంపిణీ చేయాలని రవీంద్ర చారి విజ్ఞప్తి చేశారు. నాటి వీర తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తిస్తూ హైదరాబాదు నగరంలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా నాటి అమరవీరురాలు చాకలి ఐలమ్మ మనవడు, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి కుమారుడు, ఆరుట్ల కమలాదేవి మనవడు లను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.





# బిజెపి అభ్యర్థి ఈటల ఓటమి ఖాయం..

**మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానించిన ఈటెల క్షమాపణ చెప్పాలి**

**మల్కాజిగిరి పార్లమెంట్ ఓటర్లు విజ్ఞులు, మేధావులు**

**డబ్బులు, మద్యానికి లొంగుతారని బిజెపి అభ్యర్థి ఈటల మాట్లాడడం దురదృష్టకరం**

**మల్కాజ్ గిరి లో ఈటల ఓటమి ఖాయం**

**కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం తథ్యం**

**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానపరిచిన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని కూకట్ పల్లి మున్సిపాలిటీ నియోజకవర్గం కగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. మల్కాజ్ గిరి ఓటర్లు డబ్బులు, మద్యం తీసుకుని ఓట్లు వేస్తారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు విజ్ఞులు మేధావులని, వారికి వెంటనే ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సేవలందించారు అసలు నిజంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి పక్కా లోకల్ అన్నారు. రాజేందర్.. 2001 నుంచి 2021 వరకు ఇరవైఏళ్లు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదు.. 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పదేళ్ల మంత్రిగా ఉండి ఏనాడైనా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి కు వచ్చావా..? నువ్ ఏం చేశావని.. ఏం తెచ్చావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతాన్నావన్నారు. మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదు.. రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు.. నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారు.. కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది నువ్వు కాదా రాజేందర్.. కరోనా సమయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే.. వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్నది ఈటల రాజేందర్ కాదా అని ప్రశ్నించారు. నువ్వే కదా దొంగలకు సద్దులు మోసింది రాజేందర్.. అప్పుడే మర్చిపోయావా? హైదరాబాద్ చుట్టు భూములను దోచుకుంటుంటే.. చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా? కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా, మోదీకి పిర్యాదు చేశారా? ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ.. ఈటలకు పదవి, పరపతి తప్ప.. తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదు..రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైపు ఉంటారో... ఎస్సీ,ఎస్టీ,బీసీల వైపు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలన్నారు. అంగీ మార్చినా, రంగు మార్చినా.. ఎన్ని వేషాలు వేసినా రాజేందర్ ను ప్రజలు నమ్మరు..మోదీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు.. గాడిద గుడ్డు తప్ప..ఏమి లేదు. మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీతక్కను లక్ష ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు...



# బాచుపల్లి ఘటనపై హాస్పిటల్లో ఉన్న బాధితులకు పరామర్శ

**మీకు నేను అండగా ఉంటాను భవన నిర్మాణ కార్మికులకు ధైర్యం చెప్పి ఓదార్చిన..**

**బి.ఆర్.టి.యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బాచుపల్లిలో నిన్న రాత్రి కుండపోతు వర్షం పడడంతో ఒక్కసారిగా గోడ గులి కార్మికులు ఏడుగురు మృతిచెందగ, మరో నలుగురికి గాయాలు కాగా దగ్గరలో ఉన్న బాచుపల్లి మమతా హాస్పిటల్ కి అక్కడ ఉన్న స్థానికులు వెంటనే మమత హాస్పిటల్ కి తరలించడం జరిగింది.. గాయాలైన భవన కార్మికులను బిఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ మమత హాస్పిటల్ కి వెళ్లి అక్కడ గాయాలైన వారిని పరామర్శించి మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా మీకు నేను అండగా ఉంటానని, మీకు ఏం కాదు అనీ గాయాలైన భవన నిర్మాణ కార్మికులకు ధైర్యం చెప్పి ఓదార్చారు... ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్, జగన్ కిరణ్ కుమార్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం బోర్డు చర్య తుగ్లక్ పరిష్కార చర్య..

**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శబరిమలలోని స్పాట్ బుకింగ్ సదుపాయాన్ని నిలిపివేసేందుకు ఆన్లైన్ బుకింగ్ ద్వారా రోజుకు 80,000 మందిని పరిమితం చేసిన దేవ్స్వామ్ బోర్డు (టి డి బి)చర్యపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానం బోర్డు చర్య తుగ్లక్ పరిష్కారమని అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు ఆరోపించారు. కొన్ని సంవత్సరాల క్రితం పోలీసుల ఆధ్వర్యంలో శబరిమల వర్చువల్ క్యూ వ్యవస్థ ప్రారంభమైంది. పెద్దగా సమస్యలు లేకుండా ముందుకు పోయిన వర్చువల్ క్యూ రెండు సంవత్సరాల క్రితం పోలీసుల నుండి ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు ఆధ్వర్యంలోకి తీసుకుంది అప్పటినుండి సమస్యలు ప్రారంభమయ్యాయి. పోలీసులతో ఈగో సమస్య తీవ్రమైంది. అందువల్ల గత శబరిమల సీజన్లో తీర్థయాత్ర దర్శనం కోసం 12 గంటల నుండి 18 గంటల వరకు భక్తులు క్యు లైన్లలోనే వేచి ఉండడం జరిగింది. గత సంవత్సర కాలం పాటు భక్తులు వచ్చిన సీజన్లో కూడా ఇంతకంటే ఎక్కువ సమయం దర్శనం కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. స్పాట్ బుక్కింగ్ నిలిపివేయబడటానికి అదనంగా ఆన్లైన్ బుకింగ్ మండల కాలం ప్రారంభమయ్యే ముందు మూడు నెలల్లోపు ప్రారంభం కాబోతుంది. తిరుమల తిరుపతి నమూనా అమలు గురించి దేవాదాయ శాఖ బోర్డు చెబుతోంది. తిరుపతిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల బోర్డులు అందజేస్తున్నాయి. క్యూ లో నిలబడిన భక్తులకు ఆహారం అందుతుంది. ఇక్కడ నీరు కూడా ఇవ్వడానికి వ్యవస్థ లేదు. ఆన్లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే దర్శనం అనుమతించడానికి బోర్డు తొలగింపు అక్షరాభ్యాసం లేని భక్తులను విచారిస్తుంది. అలాగే, తమిళనాడు, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ తెలుగు మొదలైన రాష్ట్రాల నుండి భక్తులకు కొత్త నియంత్రణ తెలియకుండా వలయును. ఈ సందర్భంలో గురువులతోపాటు వివిధ అయ్యప్ప భక్తసంస్థలు సంబంధిత వ్యక్తులకు సమావేశం ఏర్పాటు చేశారు. మరింత భక్తులకు వచ్చే ఇతర రాష్ట్రాలలో ఇలాంటి యోగాన్ని పిలవాలి. నిర్ణయాలు ఇదే రాష్ట్రాలలో ప్రచురించబడాలి. అల్లాత పక్షం శబరిమల దర్శనం నుండి తీర్థటకరే అకటుం. నిర్ణయం పునపరిశోధించకపోతే సేవ శబరిమల క్యాంపెయిన్ పునఃప్రారంభించబడుతుందని రద్దీని నియంత్రించడానికి శాస్త్రీయ అధ్యయనం అవసరమని ఏ బి ఏ పి నేషనల్ ప్రెసిడెంట్ అయ్యప్పదాస్ చెప్పారు..

# ఐపిఎల్ సీజన్ 17లో అరుదైన రికార్డు

ఐపిఎల్ సీజన్ 17లో అరుదైన రికార్డు నమోదైంది. ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత వేగంగా వెయ్యి సిక్సర్లు నమోదైన సీజన్గా 2024 టోర్నమెంట్ చరిత్ర సృష్టించింది. హైదరాబాద్లక్నో జట్ల మధ్య బుధవారం ఉప్పల్లో జరిగిన మ్యాచ్లో ఈ రికార్డు బద్దలైంది. ఐపిఎల్లో చరిత్రలో కేవలం ఇప్పటి వరకు రెండు సార్లు మాత్రమే వెయ్యికి పైగా సిక్సర్లు నమోదయ్యాయి. 2022లో (1062 సిక్సర్లు), 2023 (1124 సిక్సర్లు) నమోదు కాగా, తాజాగా ఈ సీజన్లో కూడా ఈ సంప్రదాయం కొనసాగింది. అయితే ఐపిఎల్ చరిత్రలోనే అతి తక్కువ బంతుల్లో వెయ్యి సిక్సర్లు ఈ సీజన్లో నమోదయ్యాయి. 2022లో (16269) బంతుల్లో, 2023లో 15390 బంతుల్లో వెయ్యి సిక్సర్లు పూర్తయ్యాయి.

# రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ చెట్టు... పట్టించుకోని అధికారులు....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రోడ్డుకు అడ్డంగా ఓచెట్టు విరిగిపడింది... నాలుగు రోజులైనా ఆ చెట్టును తొలగించలేదు.దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది తలెత్తుతుంది. ఎడపల్లి మండల కేంద్రం నుంచి నిజామాబాద్ వైపు వెళ్లే బోధన్- నిజామాబాద్ ప్రధాన రోడ్డుమార్గంలో సాటపూర్ గేటు దాటగానే నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు చెట్లకు నిప్పు పెట్టడంతో చెట్లన్నీ కాలిపోయాయి.రోడ్డు పక్కన ఉన్న ఓ చెట్టుమొదలు కాలిపోవడంతో పెద్ద చెట్టు రోడ్డుకు అడ్డంగా కూలింది. దీంతో ఈ మార్గంలో కార్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు అతికష్టంమీద ముందుకు వెళ్తున్నాయి.రాత్రి వేళల్లో వాహనాలు ఆ చెట్టును ఢీకొట్టే ప్రమాదముందని నాలుగు రోజులుగా ఆ రోడ్డుపై వెళ్లే ప్రజలు ఇబ్బంది పడుతుంటే అధికారులు తమకు పట్టనట్లు వ్యవ హరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించాలని కోరుతున్నారు.

# జూన్ 5న కాంగ్రెస్‌లోకి 25మంది బిఆర్ఎస్ ఎంఎల్ఎలు

మొదటి పేజీ తరువాయి)..

జిఎస్‌టి రూపంలో భారీ మోసం జరుగుతోంద'ని కోమటిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కెసిఆర్ అబద్ధాలు రామాయణం కంటే పెద్దగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. డిపాజిట్‌ల కోసమే ఆయన బస్సు యాత్ర చేస్తున్నారన్నారు. ఓట్ల కోసమే బిజెపి రిజర్వేషన్లు రద్దు చేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కెసిఆర్ మాట్లాడే భాషకు ఎన్నికల కమిషన్ రెండు రోజులు కాదు శాశ్వతంగా ఆంక్షలు విధించాలని వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 అసెంబ్లీ సీట్లు అవుతాయని పేర్కొన్నారు. ఆ 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణ వచ్చాక సోనియా గాంధీ కాళ్లను కెసిఆర్ మొక్కారని తెలిపారు. అప్పటి టీఆర్ఎస్ (బీఆర్ఎస్)ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని మోసగించారని మండిపడ్డారు. '2013లో నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా ఒకవైపు ముఖ్యమంత్రిగా ఉంటూ భారతదేశాన్ని మార్చుతానని అన్నారు. 500 బహిరంగ సభల్లో ప్రధాని కావాలని బయట దేశంలో ఉన్న నల్లధనం తెచ్చి ప్రతి పేదవారి ఖాతాలో వేస్తామని అన్నారు. చెప్పిన మాట మీద నిలబడలేదు. ఇచ్చిన ఒక్క హామీ అమల్లోకి తీసుకురాలేద'న్నారు. త్వరలో బిఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత మద్యం కేసులో ఇరుక్కొని తెలంగాణ పరువు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుందనుకున్నామని, కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని గుర్తించలేక పోయామని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# హస్తం గుర్తుకే ఓటేద్దాం.. కాంగ్రెస్ పార్టీనే గెలిపిద్దాం..

**వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గడపలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు,మహిళల అధ్యక్షులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలోని బి ఎస్ పి పార్టీ మండల శాఖ కమిటీ బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసి బి ఆర్ఎస్ పార్టీలోకి కెసిఆర్ నాయకత్వానికి ఆకర్షితులై కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు ద్యా గల నవీన్, గ్రామ అధ్యక్షులు నర్సింగరావు, బి ఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించడం జరిగింది. ఆయన వెంట 30 మంది కార్యకర్తలు కామారెడ్డిలో తననివాసంలోబి ఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.

# కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. మండలంలోని రామేశ్వర పల్లి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించని మోడీకి అధికారం ఎందుకు ఇవ్వాలి...?

**తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సూటి ప్రశ్న...?**

**ఖిలా వరంగల్ లో కరపత్రం ఆవిష్కరించిన టిపి జాక్ నాయకులు**

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



కేంద్రంలో గత పదేళ్లు మోడీ ప్రభుత్వం అధికారం వెలగబెట్టిందని అధికారంలో ఉండి ప్రజలకు మౌలిక సమస్యలు పరిష్కరించకుండా హిందూ, ముస్లిం ప్రజల మధ్య వైశ్యామ్యాలు పెంచుతూ మూడోసారి తమకే అధికారం ఇవ్వాలని కోరుతున్న ఈ ప్రభుత్వానికి మరొకసారి ప్రజలు ఎందుకు ఓటు వేయాలని టీపీజాక్ నాయకులు ప్రశ్నించారు. బుధవారం ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద టి.పి.జాక్ ప్రచురించిన మోడీ ప్రభుత్వానికి 30 ప్రశ్నలతో కూడిన కరపత్రమును తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ బి.రమాదేవి మాట్లాడుతూ... అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు పెరిగాయని, నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతుంటే, కేంద్రం ఎందుకు కట్టడి చేయలేక పోయిందని ప్రశ్నించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంవత్సరానికి రూ.2లక్షల 72 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.73 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందన్నారు. ప్రజలు కోరుకున్న విధంగా పట్టణ ఉపాధిహామీ చట్టం చేయలేదన్నారు. చైతన్య మహిళా సంఘం నాయకురాలు కళ మాట్లాడుతూ... బేటి బచావో బేటి పడావో అని నినాదం ఇచ్చిన మోడీ ప్రభుత్వం మణిపూర్లో మహిళలను అమానవీయంగా రోడ్లపై తిప్పిందని అనేకమందిపై అత్యాచారాలు జరిపించి, హత్యలు చేసిందని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిపి జాక్ నాయకులు కళ, కంపెల్లి ప్రవీణ్, గద్దల సంజీవ, ఇనుముల కృష్ణ, చంద్రమౌళి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
09-05-2024



# కాంగ్రెస్, బిజెపి పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయింది



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

తెలంగాణలో అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, అబద్ధపు హామీలు చెప్పే కాంగ్రెస్, బిజెపి పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ శాసనసభాపతి సిరికొండ మధుసూదనా చారి అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండల పరిధిలోని ధర్మపురం, మాదాపురం, కోలుకొండ, చౌడూరు, కడవెండి, సీతారాంపురం, పెద్దమడూరు, చిన్నమాడూరు, సింగరాజుపల్లి, నీర్మాల, కామారెడ్డి గూడెం, దేవరుప్పుల గ్రామాల బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి, విస్తృతస్థాయి సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ శాసనసభాపతి సిరికొండ మధుసూదనా చారి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మబోమంటూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు కొంకటి మహేందర్, కజం నరేష్, మణికొండ చంద్రయ్య, గండి రమేష్ లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## రాజ్యాంగ రిజర్వేషన్లకు బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు వ్యతిరేకం

వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు బుధవారం వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కొరకు వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్ (అడ్వకేట్) ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాజ్యాంగ రిజర్వేషన్ లకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు వ్యతిరేకం.10 ఏండ్ల వీరి పాలనలో పేద ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదు. రెండు దొంగ పార్టీలే అని, అవినీతి, అక్రమాలు, దోపిడీలకు మారుపేరని విమర్శించారు. ఇండియా కూటమి కేంద్రంలో అధికారాన్ని ఏర్పాటు చేయబోతుందని తెలిసి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు నిద్రపట్టకే అధికార పార్టీపై కావాలనే కుట్ర చేస్తున్నాయన్నారు. ఆ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి కావ్య విజయం సాధించి, వరంగల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలొ మండలం యూత్ అధ్యక్షులు బర్ల సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లెపు రాజు, గ్రామ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ బర్ల బాబు, గ్రామ సినియర్ నాయకులు పెండ్యాల బిక్షపతి, పెండ్యాల ఓదెలు, ఇలాసాగరం సారంగపాణి, కట్ట బిక్షపతి, కట్ట సుధాకర్, బర్ల కుమారస్వామి, అడ్డురి స్వామి, బర్ల కొమ్మలు, అడ్డురి బాలయ్య, జన్ను కుమారస్వామి, కొట్టూరి కర్ణాకర్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాల కోరు పార్టీ

(మొదటి పేజీ తరువాయి)..



వేసి గెలిపించాలన్నారు. బిజెపి ఎంపి అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ... .నేను ఎంపిగా గెలిచిన అనంతరం వరంగల్ మహా నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మంజూరుకు కృషి చేస్తానన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ, కాజీపేట రైల్వే స్టేషన్ డివిజన్ స్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తాను. భూపాలపల్లి-పరకాలకు రైల్వే లైన్ అనుసం ధానం చేస్తాను. శాయంపేట, సంగెం, రఘునాథపల్లి ప్రాంతాల్లో రైల్వే బ్రిడ్జిల నిర్మాణం. వరంగల్-హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు. ఐఐమ్ ఏర్పాటు. సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదాకు కృషి చేస్తానన్నారు. కాకతీయ కళా సంపదకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడం కోసం కృషి చేస్తాను. నన్ను ఆశీర్వదించడానికి స్వయనా ప్రధానమంత్రి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఓరుగల్లు జనజాతరను చూసి కాంగ్రెస్ నాయకులా వెన్నులో వణుకు పుట్టింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను ప్రజలు పసిగట్టారు. ఓటుతో కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. మే 13వ తేదిన జరిగే పోలింగ్ లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించండని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు రక్షణ

పాటు ఈ దేశ జనాభాను లెక్కించారన్నారు. అయితే 2021లో దేశంలో జనాభా లెక్కించకుండా, బీసీల కుల గణన చేయకుండా కుట్ర చేసి దేశానికి అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు రాజ్యాంగాన్ని మార్చడానికి కుట్ర చేశారని ప్రధాని నరేంద్ర మోడీని సూటిగా అన్నారు. అలాంటి మీ ప్రభుత్వాన్ని రద్దు చేయడానికి వేలాదిమంది యువకులు కంకణ బద్ధులైనారన్నారు. ఈ విషయాన్ని వీడియోల ద్వారా మోడీకి చేరవేయాలని యువతకు పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల రద్దు ఎందుకు చేయాలనుకుంటున్నారు, 2021 సంవత్సరంలో జనాభా ఎందుకు లెక్కించలేదని, బీసీల కులగనన చేయడంలో ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రధాని నరేంద్ర మోడీని, ధర్మపురి అరవింద్ ను నిలదీశారు. రిజర్వేషన్లను రద్దు చేస్తానంటున్న ఈ పార్టీని గోతి తీసి పాతి పెట్టాల్సిన బాధ్యత దేశ ప్రజలపై లేదా అని ప్రశ్నించారు. మీకు ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాంగాన్ని మార్చేస్తే దేశంలో ప్రజాస్వామ్యం బ్రతుకుతుందా, ఈ దేశం నియంతల పాలన వైపు వెళుతుందా అని ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అయితే 17 సార్లు ఇప్పటివరకు లోక్సభ ఎన్నికలు జరిగినాయని, ఎన్నో ప్రభుత్వాలు ఇచ్చినామని, కానీ ఆనాటి నుంచి నేటి వరకు ప్రస్తుతం ఉన్న ప్రమాదం ఎన్నడూ లేదన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ ప్రమాదం దేశంలో అత్యంత వెనుకబడిన బడుగు బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రిజర్వేషన్ల రద్దు చేసే ప్రమాదం మన నెత్తిమీద కత్తిలా వేలాడుతుందన్నారు. ఈ ప్రమాదాన్ని కాపాడుకోవాలంటే బిజెపిని ఓడించి తీరాల్సిందేనని సూచించారు. అప్పట్లో తెలంగాణ రాష్ట్రానికి పునర్విభజన చట్టంలో సోనియాగాంధీ నల్గొండకు ఐఐటి, మెదక్ జిల్లాకు ఐఐఎం, రంగారెడ్డి జిల్లాకు ఐటి ఐఆర్ పరిశ్రమల అనుమతులు, ఖమ్మం జిల్లాకు బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ జిల్లాకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీలను ఇస్తే ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి వాళ్లు గాడిద గుడ్డు తప్ప ఇంకేమీ ఇవ్వలేదని అన్నారు. స్థానిక ఎంపీ అరవింద్ కు సమాధానం ఇస్తూ పసుపు బోర్డు, బయ్యారం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్మార్ట్ సిటీ, నిజామాబాదుకు రింగ్ రోడ్డు, షుగర్ ఫ్యాక్టరీ తెరవాలని ఇవన్నీ అడిగితే మోడీ గాడిది గుడ్డు ఇచ్చాడని చెప్పారు. అలాంటప్పుడు గాడిద గుడ్డు ఇచ్చిన మోడీకి ఓటు ఎందుకు వేస్తారు... కర్రు కాల్చి వాత పెట్టడం తప్ప, ఎన్నికల్లో బిజెపిని బొంద పెట్టుడేనని హెచ్చరించారు. అందుకే స్థానిక సమస్యలు తెలిసిన నాయకుడు జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ అందుకు కావలసిన ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అండగా నిలబడతానన్నారు. వేదికపై ఉన్న పార్టీ సోదరులకు, కమ్యూనిస్టు నాయకులు పార్టీ కార్యకర్తలకు, వేల సంఖ్యలో పాల్గొన్న జనాలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు అహ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, గడుగు గంగాధర్, నరాలు రత్నాకర్, నగేష్ రెడ్డి, జావిద్ అక్రమ్ శేఖర్ గౌడ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు వేణుతదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ ఖిల్లాలో వికసిస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయ హస్తం

- రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు ఓటేయాలంటూ నియోజకవర్గాలలో విస్తృత పర్యటనలు ఇంటింటి ప్రచారాలు
- ప్రత్యర్థుల అంచనాలకు అందనంత దూరంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల
- భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ధ్యేయం
- టిఆర్ఎస్, బిజెపి ది అవినీతి బంధం వారికి మరిచి ఓటేస్తే దేశానికే నష్టం
- అకాల వర్షాలకు నష్టపోతున్న అన్నదాతలకు ఆదుకుంటాం తలచిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తాం









టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

పార్లమెంట్ ఎన్నికలకు కేవలం ఐదు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఎన్నికల ప్రచారం రసవత్తరంగా కొనసాగుతుంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ కోసం సమాయత్తమౌతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సన్నిహితులు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సామల కిరణ్ కుమార్ రెడ్డి అలుపెరుగని యోధుడిలా సూర్యోదయం నడక నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను కలుస్తూ దేశంలో నెలకొని ఉన్న విషమ పరిస్థితులను వివరిస్తూ మార్నింగ్ వాక్ ముచ్చట్లతో ప్రచారం నిర్వహిస్తున్నారు. అనంతరం ప్రజల అడుగులో అడుగులు వేస్తూ అక్కడ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఆవశ్యకతను వివరించుకుంటూ సోనియమ్మ గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు క్రియాశీల కార్యకర్తలు పార్టీ సీనియర్ ఎంపిటిసిలో జడ్పీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, చమల్ కుమార్ రెడ్డి విజయాల ఆకాంక్షిస్తూ బైక్ ర్యాలీలో ఇంటింటి ప్రచారం సీనియర్ నాయకులతో కార్నర్ మీటింగులు నిర్వహిస్తూ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఆవశ్యకతను వివరిస్తున్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కుంభం కీర్తి రెడ్డి అభ్యర్థితో కలిసి భారీ మహిళల తో సమావేశం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని భరోసా కల్పిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కొండూరు జానారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీరు మల్లయ్య లతో పాటు మిగతా నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడమే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలలో సోనియా గాంధీ రేవంత్ రెడ్డి హామీలను వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిన ఆవశ్యకతను ఉక్కానుంచి వివరిస్తున్నారు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు రాహుల్ గాంధీ టీమ్ నెంబర్ కావడంతో నిత్యం ప్రతి నియోజక వర్గాలలో ఎమ్మెల్యేలు కృషి చేయడం సాధిత్రాత్మకమని పలుర్ భావిస్తున్నారు. పార్లమెంట్ టికెట్ల కేటాయింపులో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడమే గాక ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి సీనియర్ నాయకులు జానారెడ్డితో పాటు సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఆర్ దామోదర్ రెడ్డిలతో పాటు భవనగిరి పార్లమెంట్ స్టేట్మెంట్లోని అధికార పార్టీ ఎమ్మెల్యేలు అభ్యర్థితో కలిసి ప్రచారం నిర్వహిస్తు గెలుపు ఖాయం చేసుకుంటున్నారు. సమ యం లేదు మిత్రమా అంటూ క్యాడర్ను వెన్నుద నుగా ఉంటూ ప్రచార రసాలను ఉరుకలను వేయిస్తు న్నారు. ఇదిలా ఉండగా గత పది రోజుల క్రితం జరిగిన ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు 8,17, 282 ఓట్లను సాధించుకొని విజయకేతనం ఎగురవేశారు. సామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించుకునే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సెగ్మెంట్లలోని ఎమ్మెల్యేలతో పాటు పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు మండల శాఖ అధ్యక్షులు జడ్పిటిసి లో ఎంపిటిసి లో గ్రామ సర్పంచులు తదితరుల సాక్షిగా అందర్నీ ఒప్పించి మెప్పించి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచార నిర్వహించి గెలిపించి చరిత్రను సృష్టించాలని కోరిన విషయం తెలిసిందే. చిన్న చిన్న వేదాభిప్రాయాలను వదిలి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు కంకణ బద్ధులై కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును ఓట్లు వేపించి గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీకి కేవలం 1, 19 777 ఓట్లను సాధించు కోగా, అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థికి ఐదు లక్షల 60 వేల ఓట్లను సాధించుకోగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 8,17 250 2 ఓట్లను సాధించుకున్నారు. కొన్ని రోజులలో జరుగునున్న పోలింగ్ లో 18,08,856 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి బూత్ కమిటీ మెంబర్లు ఓటింగ్ సమయన ప్రతి ఓట్లను లెక్కబెట్టరు ఆయా ప్రాంతాలలో కలిగి ఉన్న కాంగ్రెస్ క్యాడర్ను పోలింగ్ కూర ఇచ్చే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఛానల్ కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి పట్టణంలోని ప్రాంతాలలో ముమ్మరంగా పర్యటించారు, ఈ పరిణయంలో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి వెనుక ఉంటూ సోనియమ్మ, రేవంత్ రెడ్డి పథకాల గ్యారంటీల పాంప్లెట్లతో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066